# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక




జేఈఈ మెయిన్ సెషన్-2 ఫలితాలలో తెలుగు విద్యార్థుల జోరు..

2లో..


అమలాపురం | సంపుటి : 10 సంచిక : 59 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | ఆదివారం 20 ఏప్రిల్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 59 20-04-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## మే 2న తెరుచుకోనున్న కేదార్‌నాథ్ ధామ్ తలుపులు



డెహ్రాడూన్, ఛార్ ధామ్ యాత్ర-2025 ప్రారంభమవుతోంది. ఒకదాని వెనుక మరొక ధామ్ తలుపులు తెరుచుకోనున్నాయి. ఛార్ ధామ్ యాత్ర ఏప్రిల్ 30 నుంచి ప్రారంభం కానుంది. ఈ యాత్రలో గంగోత్రి, యమునోత్రి ద్వారాలు ఏప్రిల్ 30న తెరుచుకోనున్నాయి. కేదార్‌నాథ్ తలుపులు మే 2, బద్రీనాథ్ తలుపులు మే 4న

- తరువాయి 2లో..



## స్పోర్ట్స్ కోటా పెంచుతూ సర్కార్ జీవో జారీ

అమరావతి ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు మార్గదర్శకాలను జారీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఏపీ క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

క్రీడాకారుల భవిష్యత్తు కోసం

- తరువాయి 2లో..


# అమ్మో ఎండలు..

**రేణిగుంటలో 42.8 డిగ్రీల సెల్సియస్ నమోదు**

**నేడు 31 మండలాల్లో వడగాడ్పులు - విపత్తుల నిర్వహణ సంస్థ**

అమరావతి ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా బిపి, షుగర్, గుండె జబ్బులున్న వ్యక్తులు ఎండలో తిరగొద్దని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండల చేయరాదని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఆ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా బయటకు వెళ్లేటప్పుడు తలకు టోపీ, ఖర్చీఫ్

- తరువాయి 2లో..



# నెగ్గిన అవిశ్వాస తీర్మానం

## జీవీఎంసీ మేయర్ పీఠం కూటమిదే



విశాఖపట్నం ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) మహా విశాఖ నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై 'కూటమి' ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఈ ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ఇన్‌ఛార్జ్ కమిషనర్, కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం ప్రారంభమైంది. వైకాపా కార్పొరేటర్లు ఒక్కొక్కరిగా పార్టీని వీడడంతో 'కూటమి' బలం పెరిగింది. జీవీఎంసీలో మొత్తం 97 మంది సభ్యులు ఉన్నారు. సమావేశానికి ఎక్స్‌అఫీషియో సభ్యులతో కలిపి 74 మంది కూటమి సభ్యులు హాజరయ్యారు. వీరంతా అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా ఓటు వేయగా.. కౌన్సిల్ సమావేశాన్ని వైకాపా సభ్యులు బహిష్కరించారు. దీంతో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పదవిని కోల్పోయారు.



కూటమి నేతల సంబరాలు..

వైకాపా మేయర్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో జీవీఎంసీ కార్యాలయం వద్ద కూటమి నేతలు సంబరాల్లో మునిగితేలారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి వేడుకలు చేసుకున్నారు.

- తరువాయి 2లో..

# భూ దందాలు చేస్తే సహించేది లేదు : పవన్ కల్యాణ్

అమరావతి ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల ఆస్తులకు భద్రత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. భూముల కబ్జాలు, తప్పుడు దస్తావేజుల తయారీ, భూ దందాలపై ఆయన గట్టిగా హెచ్చరించారు. భవిష్యత్‌లో ఇలాంటి అక్రమాలపై జీరో టాలరెన్స్ విధానంతో చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రజల ఆస్తులను హక్కుగా గుర్తించి, వాటిని రక్షించేందుకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, కడప వంటి జిల్లాల్లో భూ సమస్యలపై ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయని పవన్ కళ్యాణ్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలతో మంత్రుల దగ్గరకు రావాల్సిన అవసరం లేకుండా, తానే స్వయంగా జిల్లా కేంద్రాలకు వెళ్లి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తానని చెప్పారు. అన్యాయంగా భూములు కోల్పోయినవారికి న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు.

**భూ దందాలు చేసిన వారు ఎంతటి వారైనా విడిచిపెట్టాం**


అక్రమ భూ దందాలు చేసిన వారు ఎంతటి వారైనా విడిచిపెట్టబోమని పవన్ స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం, పాలన పట్ల విశ్వాసం పెంపొందించడం లక్ష్యంగా ఈ చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

ప్రజల ఆస్తులపై హక్కును

- తరువాయి 2లో..



# ప్రకాశం జిల్లాలో జీరో సైబర్ క్రైం



- హోంమంత్రి వంగలపూడి అనిత
- 30 ఫోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు
- ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసుల విధి నిర్వహణ
- గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ జరగలేదు
- జిల్లాకు ఒక సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం
- కొత్తగా 10 పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు
- సీసీ కెమెరాల వల్లే 70 శాతం కేసులలో నిందితులను పట్టుకున్నాం
- బాధితులకు న్యాయం,నేర విచారణకు పౌరుల భాగస్వామ్యం కావాలి
- పోలీస్ అకామిడేషన్ కోసం సీఆర్డీఏని తుళ్లూరు కేంద్రంగా 8 ఎకరాల స్థలం కోరుతాం
- గుంటూరు రేంజ్ పరిధిలో పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష

అమరావతి ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణా కార్యకలాపాలను అరికట్టడంతో పాటు..ప్రజలకు భరోసానిచ్చేలా టెక్నాలజీ సాయంతో ఇన్విజిబుల్ పోలీస్..

విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని

- తరువాయి 2లో..

### తెలుగు రాష్ట్రాల్లో మరో ఐదు రోజులు

# వర్ష సూచనలు

**వేసవిలో వరుణ ప్రభావం: అకాల వర్షాలతో తెలుగు రాష్ట్రాల్లో హాహాకారం**

విశాఖపట్నం ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) మండుతున్న ఎండల మధ్య అకస్మాత్తుగా కురుస్తున్న అకాల వర్షాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇటు తెలంగాణలోనూ, అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ వరుణుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ భయానక వాతావరణాన్ని సృష్టించాడు. మారు మోగినట్లుగా వచ్చిన ఈదురుగాలులు, మోస్తరు నుంచి భారీ

- తరువాయి 2లో..



### ఈ నెల 23న ఏపీ పదో తరగతి

# ఫలితాల విడుదల



అమరావతి ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి విద్యార్థులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న సమయం ఆసన్నమైంది. ఇప్పటికే ఏపీలో

- తరువాయి 2లో..

## సంపాదకీయం

# పొదుపు.. అప్పు..

దాచుకున్న సొమ్మంతా ఖర్చయిపోయి, సరైన ఉపాధి లేక రోజువారీ ఖర్చుల కోసం సామాన్యుడు ఎడాపెడా అప్పులు చేస్తుండడం ఆందోళనకరం. అపర కుబేరులు 217 మంది జిడిపిలో మూడో వంతు సంపదను అనుభవిస్తుంటే, దాదాపు 142 కోట్ల ప్రజానీకం మిగిలిన సంపదను పంచుకుంటూ%ఔ% దుర్భర దారిద్ర్యంలో కూరుకుపోతోంది. తాజాగా విడుదలైన రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫైనాన్షియల్ స్టెబిలిటీ రిపోర్ట్‌తోపాటు ఆక్స్‌ఫామ్ సహా అనేక సర్వేలు, నివేదికలు ఈ వాస్తవాలను వెల్లడిస్తున్నాయి. ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నామని, 2047-వికసిత్ భారత్ అంటూ నిత్యం మోడీ అండ్ కో, గోడీ మీడియా ఊదరగొట్టే ప్రచారం ముంచెత్తుతోంది.

ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన సందర్భంలో సైతం మన దేశానికి రక్షగా నిలిచింది దేశీయ పొదుపు, దేశీయ మదుపు, దేశీయ మార్కెట్. వాటిలో ప్రధానమైన దేశీయ పొదుపు 2011-12లో 68.2 శాతం ఉంటే, ప్రస్తుతం 60.9 శాతానికి పడిపోయింది. ఏడు శాతానికి పైగా పొదుపు పడిపోవడం ఆందోళనకరం. జిడిపిలో 2011-12లో 23.6 శాతం ఉన్న పొదుపు 2022-23 నాటికి 18.4 శాతానికి పడిపోయింది. దేశ ఆర్థికాభివృద్ధికి భరోసా ఇచ్చే పొదుపు హరించుకుపోవడం ప్రమాద ఘంటికే.

కరోనా తరువాత కోట్లాదిమంది ప్రజల ఉద్యోగాలు పోయాయి. ఉన్నవారికి జీతాల్లో పెరుగుదల రేటు గణనీయంగా పడిపోయింది. కార్పొరేట్, ప్రైవేట్ సంస్థల ఆదాయాలు గణనీయంగా పెరుగుతున్నా%ఔ% ఉద్యోగుల జీతాల కోసం చేసే ఖర్చు కుంచించుకుపోయినా%ఔ% ప్రభుత్వాలు మిన్నకుండి పోవడం బాధ్యతా రాహిత్యమే! ఆదాయాలు లేక, ఉద్యోగాలు లేక, ఉన్నా ఎప్పుడు పోతాయో తెలీని అభద్రతా భావంతో ఉన్న సామాన్యుడికి దాచుకునే అవకాశమే ఉండటం లేదు. ఆకాశాన్ని తాకుతున్న ద్రవ్యోల్బణం ఉన్న కొద్దిపాటి ఆదాయాన్ని మింగేయడంతో రోజువారీ అవసరాల కోసం, పిల్లల చదువుల కోసం, వైద్యం కోసం, పాత అప్పులు తీర్చడం కోసం%ఔ% వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డులు, ప్రైవేటు రుణాలు చేసి, తీర్చలేక నానా అవస్థలు పడుతున్నారు. వ్యక్తిగత రుణాలు స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో 42.9 శాతం ఉన్నాయని ఆర్‌బిఐ గణాంకాలు చెబుతున్నాయి. 2023-24 నుంచి వ్యక్తిగత రుణాలు 30 శాతం పెరిగిపోయాయి. ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి రుణాలు తగ్గిపోవడంతో ప్రైవేటు రుణాలు తీసుకుంటున్న రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉసురు తీసుకుంటున్నారు. మోడీ పాలనలో బలవన్మరణానికి పాల్పడిన అన్నదాతలు నాలుగు లక్షలకు పైగా ఉన్నారని అధికారిక గణాంకాలు చెబుతుండగా, వాస్తవాలు పరిశీలిస్తే అంతకు అనేక రెట్లు అధికం. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ చమురు ధర 40 డాలర్ల వరకూ పడిపోయినా, పెట్రోల్, గ్యాస్ సహా అన్ని ధరలు పెంచేసి, సర్‌ఛార్జీల పేరుతో కేంద్రం భారం మోపడం, జిఎస్‌టి బాదుడు ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోయడమే కదా! ఇంత చేసినా దేశం అప్పులేమైనా తగ్గాయా అంటే అదీ లేదు. 2014 నాటికి రూ.82.74 లక్షల కోట్లుగా ఉన్న స్వదేశీ, విదేశీ అప్పులు%ఔ%.151 శాతం పెరిగిపోయి రూ.208 లక్షల కోట్లకు ఎగబాకాయి. ఈ మొత్తాన్ని దేశంలోని 142 కోట్ల మందికీ వర్తింపజేస్తే సగటున ప్రతి ఒక్కరిపై ఉన్న భారం అక్షరాలా లక్షా 48 వేల రూపాయలు.

కేంద్రం చేసిన అప్పులు దేనికి ఖర్చు చేస్తోంది? దేశంలో ఒక్క భారీ పరిశ్రమ కానీ, భారీ నీటి ప్రాజెక్టు కానీ ఏర్పాటు చేయలేదే! కార్పొరేట్లకు రూ.16.35 లక్షల కోట్ల రుణాల మాఫీకి, రూ.4.53 లక్షల కోట్ల రాయితీలివ్వడం తదితరాలకు%ఔ%, జాతీయ రహదారులు, విమానాశ్రయాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడానికే ఖర్చు చేసింది. అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించిన తరువాత 'నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్' పేరుతో ధారాదత్తం చేసేది మళ్లీ కార్పొరేట్లకే. ఇంత చేస్తున్నా%ఔ%వీరి సంపద దేశానికేమైనా ఉపయోగపడుతుందా? వీరి అప్పు రూ.87.13 లక్షల కోట్లు. ఇది అన్ని రాష్ట్రాల అప్పుల కంటే అత్యధికం. కేంద్రం, రాష్ట్రాల అప్పు జిడిపిలో 81 శాతం అని, ఇది ప్రమాదకరమని అంతర్జాతీయ సంస్థలు చెబుతున్న మాట. ఈ పేరుతోనే విద్యుత్, ఆస్తి సహా పన్నుల భారం, సంక్షేమ పథకాల కోతకు, హామీల ఎగవేతకు ప్రభుత్వాలు పాల్పడుతున్నాయి. వీటిపై ఉద్యమించాల్సింది 99 శాతంగా ఉన్న ప్రజానీకమే!

## జేఈఈ మెయిన్ సెషన్-2 ఫలితాలలో

# తెలుగు విద్యార్థుల జోరు..





**న్యూ ఢిల్లీ :** దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న జేఈఈ మెయిన్ సెషన్-2 ఫలితాలు విడుదలయ్యాయి. పరీక్ష నిర్వహణ సంస్థ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) శుక్రవారం రాత్రి ఈ ఫలితాలను విడుదల చేసింది. శుక్రవారం మధ్యాహ్నం తుది కీ విడుదల చేసిన అధికారులు.. విద్యార్థులు సాధించిన పర్సంటైల్ స్కోరుతో ఫలితాలను విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏప్రిల్ 2, 3, 4, 7, 8 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించగా.. 24 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించారు. కాగా, 110 మంది విద్యార్థుల ఫలితాలను నిలిపి వేసింది. అభ్యర్థులు ఫోర్జరీ దస్త్రాలను ఉపయోగించారని%ఔ%అందుకే వారి ఫలితాలను ఆపేశామని ఎన్టీయే చెప్పింది. రాజస్థాన్‌కు చెందిన మహ్మద్ అనాస్ ఫస్ట్ ర్యాంకు, ఆయుష్ సింఘాల్ రెండో ర్యాంకు సాధించారు. 100 పర్సంటైల్ సాధించిన వారిలో తెలంగాణ నుంచి హర్ష ఎ.గుప్తా, వంగల అజయ్‌రెడ్డి, బనిబ్రత మజీ, ఏపీ నుంచి సాయిమనోజ్ఞ గుత్తికొండ ఉన్నారు. కాగా, హర్ష ఎ.గుప్తా దేశవ్యాప్తంగా 8వ ర్యాంకు సాధించగా, అజయ్‌రెడ్డి ఆలిండియా 16వ ర్యాంకుతో ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో టాప్‌లో నిలిచాడు. సాయిమనోజ్ఞ ఆలిండియా 22వ ర్యాంకు, బాలికల్లో 2వ ర్యాంకు సాధించింది. బనిబ్రత మజీకి ఆలిండియా 24వ ర్యాంకు లభించింది.

## మే 2న తెరుచుకోనున్న కేదార్‌నాథ్ ధామ్ తలుపులు

ంతెరుచుకుంటాయని శ్రీ బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ప్రకటించింది. ఛార్ థామ్ యాత్ర రాష్ట్రానికి ఆర్థిక పరిపుష్టి కలిగించే కీలకమైన యాత్ర అని, యాత్రికుల భద్రత, సౌకర్యాల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామ్ తెలిపారు. యాత్రలో ఎలాంటి ఆటంకాలు కలుగుకుండా చూసేందుకు, సురక్షితంగా యాత్రికులు తమ యాత్ర పూర్తి చేసుకునేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఛార్‌థామ్ యాత్ర సంప్రదాయబద్ధంగా యమునోత్రితో మొదలై బద్రీనాథ్‌తో ముగుస్తుంది.

## స్పోర్ట్స్ కోటా పెంచుతూ సర్కార్ జీవో జారీ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. క్రీడాకారుల అభివృద్ధికి నిస్వార్థంగా పాటుపడుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్తర్వులతో ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పోలీస్, ఎక్సైజ్, అటవీ శాఖలతో సహా యూనిఫార్మ్ సర్వీసుల్లో పోటీ పరీక్షలకు నేరుగా నియామక అవకాశాలు లభించనున్నట్లు వెల్లడించారు. మొత్తం 65 క్రీడా విభాగాలు ఈ ప్రత్యక్ష నియామకాల్లో భాగస్వామ్యం అవుతాయని మంత్రి పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ ప్రోత్సాహంతో క్రీడాకారులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని అన్నారు. క్రీడాకారులకు మంచి భవిష్యత్తే తమ ధ్యేయమని, క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి చెప్పుకొచ్చారు. క్రీడల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. స్పోర్ట్స్ పాలసీలో పొందుపరిచిన స్పోర్ట్స్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచుతూ చంద్రబాబు సర్కార్ జీవో జారీ చేయడం శుభపరిణామం అని చెప్పుకొచ్చారు. క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధి పట్ల సీఎం చంద్రబాబు మరోసారి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని కొనియాడారు. జీవో జారీ చేయడంపై క్రీడాకారులంతా సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రవినాయుడు పేర్కొన్నారు. క్రీడాకారుల తరుపున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు శాప్ ఛైర్మన్ రవినాయుడు తెలిపారు. కాగా, ఉద్యోగ్యాల్లో స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచాలని సీఎం చంద్రబాబు సర్కార్ గతేడాది నిర్ణయించిన సంగతి తెలిసిందే.

## అమ్మో ఎండలు..

కట్టుకోవాలని, గొడుగు ఉపయోగించాలన్నారు. చెవుల్లోకి వేడి గాలి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అకస్మాత్తుగా పిడుగులతో పడే వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

**అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు :**

శనివారం తిరుపతి జిల్లా రేణిగుంటలో అత్యదికంగా 42.8 డిగ్రీలు, ప్రకాశం జిల్లా గొల్లవిడిపిలో 42.6 డిగ్రీలు,వైఎస్ఆర్ జిల్లా అట్లూరులో 42.3, పల్నాడు జిల్లా కాకాని 41.6డిగ్రీఉ, అన్నమయ్య జిల్లా కంబాల కుంటలో 41.5 డిగ్రీలు. చిత్తూరు జిల్లా నగరిలో 41.4డిగ్రీలు, నెల్లూరు జిల్లా జలదంకిలో 41.3 డిగ్రీలు, నంద్యాల జిల్లా పాలములపాడులో 41.2డిగ్రీలు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయన్నారు. ఈనెల 20న విజయనగరం జిల్లాల్లో 10మండలాలు, పార్వతీపురం మన్యం జిల్లాలో 2 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. వడగాడ్పులు వీచే జిల్లాలో శ్రీకాకుళంలో 1, విజయనగరంలో 9, మన్యంలో 8, అల్లూరిలో 1 మండలంలోవడగాడ్పులు వీచే అవకాశం ఉందన్నారు.

## భూ దందాలు చేస్తే సహించేది లేదు : పవన్ కల్యాణ్

కాపాడేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నిస్తోందని చెప్పిన ఆయన, భవిష్యత్‌లో ఇలాంటి అక్రమాలు జరిగే అవకాశం లేకుండా దశలవారీగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రకాశం జిల్లాలో జీరో సైబర్ క్రైం

హోంమంత్రి అనిత ఆదేశించారు. పోలీసుల భద్రత, వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ప్రతి జిల్లాలో ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లాలో గత మూడు నెలలుగా జీరో సైబర్ క్రైమ్ సాధ్యం చేశామని పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ విభాగం అందిస్తోన్న సహకారం వల్లే ఇది సాధ్యమైందన్నారు. గుంటూరు, బాపట్ల ప్రాంతాల్లో సైబర్ నేరాలను అదుపు చేయడమే కాకుండా రికవరీ చేసినట్లు తెలిపారు. ప్రైవేట్ బృందాల సహకారం తీసుకుని సైబర్ నేరాలను పూర్తిగా తగ్గిస్తామన్నారు. నియంత్రిస్తాం నెల్లూరు జిల్లా సహా అన్ని చోట్ల సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గుంటూరు రేంజ్ పరిధిలో పోలీసున్నతాధికారులతో హోంమంత్రి అనిత గుంటూరులోని పోలీస్ కార్యాలయం వేదికగా సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 30 ఫోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేశామని హోంమంత్రి వెల్లడించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు తమ కర్తవ్యం నిర్వహిస్తున్నారన్నారు. హైకోర్టు, రాజధాని, సచివాలయం, రాజకీయ పార్టీ కార్యాలయాలు, నాయకుల నివాసాల నేపథ్యంలో గుంటూరులో మరింత భద్రత పెంచడంపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ల ఆధునికీరణపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. కొత్తగా 10 పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపాదనలు వచ్చాయని వాటి ఏర్పాటు దిశగా ముందుకెళతామన్నారు. గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో జగన్ ప్రభుత్వం నియామకం చేపట్టలేదని హోంమంత్రి అనిత విమర్శించారు. మాజీ మంత్రి రోజా వంటి వైసీపీ నాయకుల అసభ్యకర వ్యాఖ్యలు, విమర్శల తీరు వారి సంస్కారానికి నిదర్శనమని మీడియా ప్రతినిధి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. వైసీపీ నాయకులు పోలీసులను కూడా బెదరించి అప్పర్ హ్యాండ్ తీసుకోవాలనుకుంటున్నారని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను ఉద్దేశించి హోంమంత్రి అన్నారు. గోరంట్ల మాధవ్ విషయంలో పోలీసుల పొరపాటు ఉందని తేలినందునే సస్పెన్షన్ చేసినట్లు స్పష్టం చేశారు. వైసీపీ చర్యలకు కాలం సమాధానం చెబుతుందన్నారు. చట్టప్రకారం శిక్షించడంపై మరింత దృష్టి సారిస్తామని హోంమంత్రి తెలిపారు. వైసీపీ పాలనలో సీసీ కెమెరాలు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం, బాడీ వార్న్ కెమెరా వ్యవస్థల విధ్వంసం జరిగిందని హోంమంత్రి అనిత ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.10-12 కోట్లు ఖర్చు పెట్టి ఆ విభాగాలకు తిరిగి ఊపిరి పోసిందన్నారు. సీసీ కెమెరాల ద్వారా 70 శాతం కేసులలో నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు. టెక్నాలజీ, వసతుల కల్పన ద్వారా పోలీసుల్లో కొత్త ఉత్తేజం నిండిందన్నారు. ఎస్పీ పరిధిలో ప్రతి జిల్లాలో 5-10వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా లక్ష్యం నిర్దేశించుకుని ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. నిందితులను పసిగట్టడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఇళ్లు, దుకాణాలు, ప్రైవేట్ పాఠశాలల వద్ద కూడా స్వచ్ఛందంగా సీసీలను ఏర్పాటు చేసుకోవాలని హోంమంత్రి పిలుపునిచ్చారు. డ్రోన్ వస్తే పేకాట రాయుళ్ళు, తాగుబోతులు,మోసగాళ్లు భయపడి పారిపోయే పరిస్థితిలో పోలీసులు పని చేస్తున్నారన్నారు. కోటప్పకొండలో అంత రద్దీ సమయంలో కూడా డ్రోన్ వల్లే ఎక్కడా చిన్న ఇబ్బంది రాకుండా పటిష్ట నిఘా పెట్టడం సాధ్యమైందన్నారు. బాపట్లలో 16 కిలోమీటర్ల పరిధిలో బీచ్, తీర ప్రాంతం నేపథ్యంలో పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా వీకెండ్ లో పటిష్ట నిఘా పెట్టామన్నారు. అక్కడి గజ ఈతగాళ్లను గుర్తించి ఎస్డీఆర్ఎఫ్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పించి రెస్క్యూలో మరిన్ని మెళకువలు నేర్పించి భద్రతను పెంచుతామన్నారు. బాధితులకు న్యాయం చేయడం,నేర విచారణలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమన్నారు. ఏ శాఖకు చెందిన వారో కూడా చెప్పకుండా గత ఐదేళ్లు మహిళా పోలీసుల సేవలను గత ప్రభుత్వం వాడుకుందని హోంమంత్రి అన్నారు. మహిళా పోలీసుల ద్వారా అవగాహన పెంచి నేరాల పట్ల ప్రతి కుటుంబాన్ని అప్రమత్తం చేస్తామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. మహిళా పోలీసుల విద్యార్హతలను బట్టి తగు శిక్షణనిచ్చి వారి సేవలు సమర్థవంతంగా ఉపయోగించుకునేందుకు కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. పోలీస్ విభాగంలోని సాంకేతిక బృందాలకు మరింత నైపుణ్యమందించి పటిష్టంగా మారుస్తామన్నారు. 95-బ్యాచ్ సీఐలను డీఎస్పీలుగా ప్రమోట్ చేసే విషయంలో కోర్టు నుంచి ఇటీవల ఊరట లభించిందన్నారు. సూపర్ న్యూమరీ పోస్టులపైన కూడా దృష్టి పెడతామన్నారు. కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి సమస్యలను అధిగమించి 6వేల మంది నియామకం చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజలు ఫిర్యాదు చేసే '112 టోల్ ఫ్రీ నంబర్' విషయంలో ఏ ఇబ్బంది లేదన్నారు. ఎక్కడైనా ఇబ్బంది ఉంటే అప్పటికప్పుడు సరి చేస్తామన్నారు. తుళ్లూరు కేంద్రంగా పోలీస్ అకామిడేషన్ కోసం 8 ఎకరాల స్థలం కావాలని సీఆర్డీఏని కోరనున్నట్లు స్పష్టం చేశారు. ఏ ఆడపిల్లను వేధించినా, దూషించినా కూటమి ప్రభుత్వం ఒకేలా స్పందిస్తుందని హెచ్చరించారు. సమీక్షకు ముందు గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని హోంమంత్రి అనిత పరిశీలించారు. అనంతరం స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో భాగంగా ప్రతినెలా మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రాంతాలలో స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని నిర్వహించాలన్న కూటమి ప్రభుత్వం నిర్ణయం మేరకు గుంటూరు పోలీస్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత స్వయంగా చీపురు పట్టి చెత్తను ఊడ్చి పారిశుద్ధ్యకార్మికుల్లో ఉత్సాహం నింపారు. పరిశుభ్ర, ఆరోగ్య, హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో మన ఇళ్లు, వీధులను పరిశుభ్రంగా మార్చుకోవడం అనివార్యమన్నారు. హోంమంత్రి అనిత అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో గుంటూరు రేంజ్ ఐజి శ్రీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ, గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్, పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, బాపట్ల ఎస్పీ తుషార్ డూడి, నెల్లూరు అడిషనల్ ఎస్పీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో మరో ఐదు రోజులు వర్ష సూచనలు

వర్షాలు నగరాలను, గ్రామాలను అతలాకుతలం చేస్తున్నాయి. హైదరాబాద్‌లో రహదారులు నీటితో నిండిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. పలు ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి, హోర్డింగులు విరిగిపడ్డాయి. ఇటు ఉప్పల్‌లోనూ పెద్ద ప్రమాదమే తప్పింది. భారీ ఫ్లెక్సీ తెగి రోడ్డుమీద ఆడుకుంటున్న పిల్లల మీదకొచ్చింది. వెంటనే వాళ్లు పరుగులు తీయడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, సిరిసిల్లా, యాదాద్రి, కామారెడ్డి, నిర్మల్, రంగారెడ్డి తదితర జిల్లాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. కొన్నిచోట్ల వడగండ్ల వానలు చోటు చేసుకోగా, పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మార్కెట్ యార్డుల్లో నిల్వ ఉన్న ధాన్యం పూర్తిగా తడిసి నష్టపోయింది. మామిడి తోటలు వర్షాలకు నేలరాలాయి. మెట్‌పల్లిలో వందలాది ఎకరాల్లో మామిడి తోటలు దెబ్బతిన్నాయి. అలాగే కామారెడ్డి జిల్లా గూడెం గ్రామంలో పిడుగు పడి 40 గొర్రెలు మృత్యువాత పడ్డాయి.

**ఏపీ రైతులను గట్టిగా తాకిన వర్ష ప్రభావం**

ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ వర్షాలు బీభత్సం సృష్టించాయి. అనంతపురం, కడప, శ్రీకాకుళం, అల్లూరి జిల్లాల్లో వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. విడపనకల్లు మండలంలో ఇళ్లపై కప్పులు ఊడిపోవడంతో ప్రజలు భయంతో బయటకు పరుగులు తీశారు. వేంపల్లిలో ఉరుములతో కూడిన వర్షం జనాన్ని బెంబేలెత్తించింది. పాడేరు మండలంలో భారీ వర్షానికి పంట నష్టం తీరలేని నష్టాన్ని మిగిల్చింది. శ్రీకాకుళంలో పలు చెట్లు నేలకొరిగి, లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. రైతన్నలు ఖర్చుపెట్టిన పెట్టుబడులు, ఆశలు అన్నీ ఒక్క వానలో కొట్టుకుపోయాయి. మామిడి తోటలు నేలకొరిగాయి, ధాన్యపు గింజలు తడవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

**మరో ఐదు రోజుల వర్ష సూచన: ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం, మరో ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ద్రోణి ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాలకు వర్ష హెచ్చరికలు జారీ చేశారు. నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, సంగారెడ్డి వంటి జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరిక. పలు చోట్ల వడగండ్ల వానలు కూడా పడే అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అయితే వర్షాలు వచ్చినా ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండకపోవచ్చని పేర్కొన్నారు. ప్రజలు తప్పనిసరిగా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## ఈ నెల 23న ఏపీ పదో తరగతి ఫలితాల విడుదల

ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలైన తరుణంలో, ఇప్పుడు పదో తరగతి ఫలితాల తేదీలను అధికారికంగా ఖరారు చేశారు. ఫలితాలను అధికారిక వెబ్ సైట్లతో పాటుగా మార్కుల మెమోలను అభ్యర్థుల వాట్సాప్ కు పంపేలా నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఇప్పుడు ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి (SSC) ఫలితాలను ఈ ఏప్రిల్ 23వ తేదీన విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ అధికారులు అధికారికంగా ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 6,19,275 మంది రెగ్యులర్ విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో ఆంగ్ల మాధ్యమం విద్యార్థులు-5,64,064, తెలుగు మాధ్యమం విద్యార్థులు- 51,069 ఈ ఏడాది ఫలితాల ప్రకటన మరింత సాంకేతిక ఆధారంగా జరగనుంది. విద్యార్థులు వారి ఫలితాలను సాధారణ వెబ్‌సైట్‌తో పాటు వాట్సాప్ ద్వారా కూడా పొందే అవకాశం కల్పించారు.

**ఫలితాల కోసం వాట్సాప్ సేవలు**

విద్యార్థులు తమ SSC ఫలితాలను మనమిత్ర వాట్సాప్ సేవ ద్వారా సులభంగా పొందొచ్చు. ఫలితాల కోసం విద్యార్థులు వాట్సాప్ నెంబర్ 9552300009 లేదా అధికారిక వెబ్‌సైట్ https://www.bse.ap.gov.in/ ద్వారా అందుబాటులోకి తేనున్నారు. ఫలితాలను పొందేందుకు ఇది ఒక సులభమైన మార్గం.

# మగాళ్లకూ రక్షణ కల్పించండి

## జంతర్ మంతర్ వద్ద పురుషుల సత్యాగ్రహం




**న్యూఢిల్లీ,**
చట్టాల్లోని లొసుగులను ఆసరాగా చేసుకుని భర్తలపై దొంగ కేసులు బనాయించే భార్యల సంఖ్య ఈ మధ్య పెరుగుతోందని, సమాజంలో ఈ పరిస్థితులను ఎలా ఫేస్ చేయాలో తెలియక సతమవుతున్న మగాళ్లకు చట్టపరమైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ సత్యాగ్రహం చేపట్టారు పురుషులు. మగవారి హక్కుల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టారు. సేవ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో “సేవ్ ఇండియన్ ఫ్యామిలీ మూవ్‌మెంట్” పేరుతో నిర్వహించిన ధర్నాలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి 2000 పురుషులు పాల్గొనగా.. ఈ నిరసనలో మహిళలూ వీరికి అండగా నిలబడటం విశేషం. భార్యాభర్తలు ఇద్దరూ సమానమేనని, స్వార్థం కోసం భర్తపై వరకట్నం, వేధింపుల పేరుతో కేసులు వేస్తున్న భార్యల నుంచి భర్తలను కాపాడాలని భార్యా బాధితుల సంఘం కేంద్రాన్ని డిమాండ్ చేసింది. వరకట్నం కేసులు అన్నింటిలో భర్తను, వారి కుటుంబ సభ్యులనే దోషులుగా పరిగణించడం సరికాదని, పురుషుల కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సిందేనని కోరారు. 498ఏ చట్టం వెంటనే రద్దు చేయాలని, మొదట విచారణ జరిపాకే స్థానిక పోలీసులు కేసులు నమోదు చేయాలని, నిజానిజాలు తెలుసుకోకుండా కేసులు నమోదు చేయకూడదని డిమాండ్ చేశారు. ఆడవాళ్లకు భర్తల వేధింపుల నుంచి కాపాడేందుకు ప్రత్యేక జాతీయ మహిళా కమిషన్ ఉన్నట్లే.. అక్రమ కేసులు, గృహహింసకు గురవుతున్న భర్తల కోసం కూడా ప్రత్యేక జాతీయ కమిషన్ కేంద్రం ఏర్పాటు చేయాలని, మగాళ్ల కోసం ప్రత్యేక చట్టాలు, హీ టీంలు తీసుకురావాలని ధర్నాలో పాల్గొన్న భార్యాబాధితులు డిమాండ్ చేశారు.

# ఆర్యభట్ట స్ఫూర్తితో...

**విఖ్యాత భారతీయ శాస్త్రవేత్త సతీష్ ధావన్ నాయకత్వంలో 1975 ఏప్రిల్ 19న రష్యాలో కపుస్టిన్ యార్ కేంద్రం నుండి సోవియట్ కాస్మోస్%-%3 రాకెట్ ద్వారా ప్రసిద్ధ భారతీయ ఖగోళ %-% గణిత శాస్త్రవేత్త పేరుతో తయారుచేసిన తొలి ఉపగ్రహం 'ఆర్యభట్ట' (%ఘతీఝఎఫ్త్రఘ్ఘు య్‌వశ్రీ-శ్రీఱవ%) ను విజయవంతంగా అంతరిక్షంలోకి పంపింది మన అంతరిక్ష సంస్థ ఇస్రో. 'ఇండియా ఎంటర్స్ స్పేస్ ఏజ్' అంటూ ప్రపంచ మీడియా మన ప్రయత్నాన్ని పెద్ద అక్షరాలతో కీర్తించింది. ఈ ఉపగ్రహ ప్రయోగం విజయవంతం అయ్యి 50 వసంతాలైన సందర్భంగా నేడు దేశవ్యాప్తంగా ఆర్యభట్ట గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఇస్రో, ఇండియా స్పేస్ ల్యాబ్ వంటి కొన్ని సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది.**




360 కిలోగ్రాముల బరువు వుండి సౌర ఫలకాల ఆధారంగా పనిచేసే ఆర్యభట్ట ఉపగ్రహాన్ని 96.46 నిమిషాల ప్రదక్షిణ కాలం పట్టే కక్ష్యలో, 611 కిలోమీటర్ల అపోజీ, 568 కిలోమీటర్ల పెరిజీ ఎత్తులో, 50.6 డిగ్రీల ఏటవాలులో ఉండే కక్ష్యలో ప్రవేశ పెట్టారు. ఎక్స్%-%రే ఖగోళ శాస్త్రం, వ్యవసాయశాస్త్రం, సోలార్ ఫిజిక్స్‌లో ప్రయో గాలు చేయడానికి, సూర్యుడి నుంచి వచ్చే న్యూట్రాన్లు, గామా కిరణాలను కొలవడానికి, భూమి ఐనోస్పియర్‌లోని పరిస్థితులను అన్వేషించడం తదితర లక్ష్యాలతో ఈ ప్రయోగాన్నిఇస్రో సోవియట్ యూనియన్ సహకారంతో చేపట్టింది.



50 ఏళ్ల సుదీర్ఘ అంతరిక్ష ప్రయాణంలో ఎన్నో సమస్యలను సవాళ్లను అధిగమించాం. కొన్ని ఎగతాళి శబ్దాల మధ్య మౌనంగానే శత కోటి గుండెల సాక్షిగా చంద్రుని దక్షిణ ధ్రువపు ఉపరితలంపై విక్రమ్ ల్యాండర్ సాయంతో గర్వంగా మన జాతీయ జెండాను నిలిపాం. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అంగారకుడిపై పరిశోధనల కోసం అన్వేషణ ఆరంభించి నవ చరిత్ర సృష్టించాం. సూర్యుని ఉపరితల వాతావరణాన్ని అధ్యయనం కోసం ఆదిత్య%-%ఎల్1 మిషన్‌ను ప్రయోగించాం.

నేడు ఆసియా %-% పసిఫిక్‌ప్రాంతంలోనే అతిపెద్ద ఉపగ్రహ సమాచార వ్యవస్థను కలిగి ఉన్నాం. డాకింగ్, అన్‌డాకింగ్ వంటి శాస్త్రీయ సామర్థ్యాలు కలిగిన నాలుగో దేశంగా అద్భుతాలు సాధించాం. గగన్‌యాన్ వంటి మానవ సహిత అంతరిక్ష ప్రయోగాలతో పాటు 2030 నాటికి సొంతంగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాం. కేవలం ఐదు దశాబ్దాల కాలంలో ఒకే ప్రయోగంలో 100కు పైగా ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టగలిగే స్థాయికి ఎదిగాం. ముందు ముందు మరిన్ని అద్భుత విజయాలు మన పరం అవుతాయనడంలో సందేహం లేదు.

# వీళ్లే ఇలా రాస్తే ఎలా?!

**అంబేడ్కర్ జయంతికి కేంద్ర మంత్రులు అంబేడ్కర్‌పై పత్రికల్లో వ్యాసాలు రాశారు. ఒకరు దీన్ని కాంగ్రెస్ విమర్శకు వాడుకుంటే, మరొకరు అంబేడ్కర్ నోట అబద్ధాలు కుక్కారు. వీటిని ఆదర్శాల పేరుతో భావితరాలకు బోధిస్తారట. ఆర్య దండ యాత్ర సిద్ధాంతాన్ని అంబేడ్కర్ తప్పు పట్టారనీ, సంస్కృతాన్ని అధికార భాషగా ఆమోదించడానికి మద్దతుగా రాజ్యాంగ సభలో సవరణను ప్రవేశపెట్టారనీ. హిందీని తమ భాషగా స్వీకరించడం భారతీయులందరి విధి అని ప్రకటించారనీ ఇలా ఎన్నో అవాస్తవాలను రాశారు వారు.**



“ఇండో%-%ఆర్యులు ఇండియాకు వలస వచ్చి స్వదేశీయులను తరిమేశారు. వలస వాద, బ్రాహ్మణవాద కథనాలు కులాధిపత్య సమర్థనలు. ఆర్యులు సాంస్కృతిక భాషా సమూహం, ప్రత్యేక జాతి కాదు. రుగ్వేదం వంటి ప్రాచీన గ్రంథాల్లోని విభేదాలు సామాజిక అంత ర్గత పోరాటాల ప్రతిబింబాలు. ఆర్య దండయాత్ర సూత్రం ఆర్యేతర శూద్రుల, దళితుల అణచివేత సాధనం.” అని రాశారు అంబేడ్కర్. ఆర్య సూత్ర జాతి సంస్కృతుల ఊహలను సవాలు చేశారు. యజుర్, అధర్వణ వేదాల రుషులు శూద్రు లకు తగిన ప్రాధాన్యమిచ్చినట్లు అంబేడ్కర్ అనలేదు. “శూద్రులు ముందు ఆర్య క్షత్రియుల్లో భాగం. జనశ్రుతి (శూద్రుడు) వైదికజ్ఞాన అభ్యాసం, కవశ ఐలూశ (శూద్రుడు) శ్లోకాల రచన సంగతులు ఈ వేదాల్లో ఉన్నాయి.

వేదాలు శూద్రుల జాతి, సామాజిక హీనతను సమర్థించ లేదు. మనుస్మృతి ఆ పని చేసింది. బ్రాహ్మణ, ప్రత్యేకించి ఉపనయన, ఆచారాల విభేదాలతో వారిని నాల్గవ వర్ణానికి దిగజార్చారు. శూద్రుల ఉన్నత స్థాయి తగ్గింపునకు వేదకాలం తర్వాతి బ్రాహ్మణ నీతి ఇది” అని అన్నారు. అంబేడ్కర్ శూద్రులతో పోల్చి ఆర్యులను పొగడలేదు. ఆర్య ఉన్నత జాతి సూత్రీ కరణను తిరస్కరించారు. ద్రవిడ, నాగ, దాస తెగలు అనార్యుల్లో భాగమని, వారు ఆర్యు లకు ఏ విధంగానూ తక్కువ కారని అంబేడ్కర్ అభిప్రాయం. అంబేడ్కర్ అధి కార భాషగా సంస్కృతానికి మద్దతివ్వలేదు. సంస్కృతాన్ని ప్రజలు అతి తక్కువగా వాడు తారని, పాలనకు, ప్రజలు ఒకరితోనొకరు మాట్లాడుకోవడానికి సంస్కృతం ఆచరణీయం కాదనేది ఆయన అభిప్రాయం. హిందీని రుద్దడం హిందీయేతర భాషా ప్రాంతాల అణచివేతకుదారి తీయగల అపాయాన్ని జాగ్రత్తగా పరిగణించాలన్నారు. ఆంగ్లంతో పాటు హిందీ భారత ప్రజల లంకె భాషగా ఉండాలని అంబేడ్కర్ రాజ్యాంగ నిర్మాణ సభలో వాదించారు. మరిఅంబేడ్కర్ ఆదర్శాలను సంఘ్ సర్కారు ఆచరిస్తుందా?

# త్వరలో జిల్లాల పర్యటనపై వెళ్లనున్నడిప్యూటీ సీఎం పవన్

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటనకు సిద్ధం



**అమరావతి ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ రాజకీయ వేదికపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక అడుగులు వేస్తున్నారు. తాను కేవలం అధికారి స్థాయిలో పని చేసే నేత కాదని, ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా విని, వాటిని పరిష్కరించే బాధ్యత తనదేనని స్పష్టం చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో పర్యటన చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల ప్రభుత్వం చేతికి వచ్చిన తర్వాత ప్రజలతో మమేకమయ్యే దిశగా పవన్ తీసుకుంటున్న ఈ నిర్ణయం, పాలనా విధానాల్లో నూతన దిశగా చెప్పవచ్చు. ఈ పర్యటనల్లో భాగంగా జిల్లాల కేంద్రాలకు స్వయంగా వెళ్లి భూకబ్జాలు, అక్రమ దందాలపై ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించనున్నారు. ప్రజల పక్షాన నిలవాలన్నదే లక్ష్యంగా తన పర్యటనలను ప్రణాళికబద్ధంగా రూపుదిద్దుతున్న పవన్, కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ల సమక్షంలో బాధితుల నుంచి అర్జీలు స్వీకరిస్తానని చెప్పారు. ప్రభుత్వ పాలన పారదర్శకంగా సాగాలన్న దృష్టితో వ్యవస్థను ఆచరణలో చూపించాలనే సంకల్పంతో ఆయా జిల్లాల అధికారులతో సమీక్షలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.

**బాధితులతో ప్రత్యక్షంగా ముఖాముఖి**

పవన్ కల్యాణ్ తన పాలనలో సామాన్య ప్రజలకు చేరువ కావాలని, వాళ్ల బాధలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలన్న ఉద్దేశంతో భూ దందా బాధితులను స్వయంగా కలవనున్నారు. విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, కడప వంటి ప్రాంతాల్లో భూకబ్జాలకు గురైన బాధితుల నుంచి ఇప్పటికే జనసేన కార్యాలయానికి వందల సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో, టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడి వాటిపై వివరాలు తీసుకున్న పవన్, ఇప్పుడు ఫీల్డ్‌లోకి దిగుతున్నారని చెప్పవచ్చు. భవిష్యత్‌లో ప్రజలు స్వయంగా వచ్చిన వేళకే అర్జీలు తీసుకోవడం కాదు, తానే ముందుగా వెళ్లి వారి సమస్యలను వినాలని పవన్ నిర్ణయించుకున్నారు. ప్రజాస్వామ్యంలో అధికారుల కంటే ప్రజలే ముఖ్యమన్న సందేశాన్ని ఇస్తూ ఈ పర్యటనలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ం “ఎవరైనా భూకబ్జాలకు పాల్పడితే ఉపేక్షించం. అది మా స్నేహితులు అయినా, కూటమి నేతలైనా అతీతులు కాదు,” అని స్పష్టం చేశారు. ఇది కూటమి రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**సమస్యల పరిష్కారానికి హామీ**

తన పర్యటనలు కేవలం పర్యటనల కోసమే కాదని, బాధితులకు న్యాయం జరగాల్సిందేనన్న తీరులో పవన్ స్పందించారు. “నిజంగా భూకబ్జాకు గురైన వారు లేకపోతే ఎవరూ లేరు అనే నమ్మకాన్ని తీసుకురావాలి. ప్రజలు ప్రభుత్వాన్ని నమ్మేలా చేయాలి. భవిష్యత్‌లో ప్రభుత్వం ప్రతికూలంగా ఉండకూడదు” అంటూ ఆయన పేర్కొన్నారు. ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది ం ఇది పవన్ రాజకీయ ప్రయోజనం కోసం చేసే ప్రయాణం కాదుబీ ఇది ప్రజల కోసం సాగించబోయే ఉద్యమం. ఇటీవల కాలంలో రాష్ట్రం నలుమూలల నుంచి భూకబ్జాలపై పెరుగుతున్న ఫిర్యాదులు, పవన్ కల్యాణ్‌ను ఈ నిర్ణయం తీసుకునేలా చేశాయని తెలుస్తోంది. ఇప్పటి వరకూ బాధితులే వచ్చి వినతులు అందజేస్తే అర్జీలు స్వీకరించేవారు. కానీ ఇక నుంచి పవన్ కల్యాణ్ తానే స్వయంగా జిల్లా కేంద్రాలకు వెళ్లి భూకబ్జాలకు సంబంధించి ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

**పవన్ కల్యాణ్ స్టైల్ గవర్నెన్స్‌కు ఇది సంకేతం**

ఈ మొత్తం వ్యవహారాన్ని చూస్తే, పవన్ కల్యాణ్ సుస్థిర పాలనకు ఒక బలమైన సంకేతాన్ని ఇస్తున్నారని చెప్పవచ్చు. నైతికతకు ప్రాధాన్యత, బాధితుల పక్షపాతత్వం లేకుండా సమస్య పరిష్కారానికి తన నిబద్ధతను చూపిస్తున్నారు. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా ప్రజలతో మమేకమవ్వాలన్న సంకల్పం, రాష్ట్ర పాలనలో ఒక మరో పరిణామానికి నాంది కావొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ముఖ్యమంత్రి

# సహాయనిధి అందజేత...



**విశాఖపట్నం ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో పలువురికి శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు గణబాబు ముఖ్యమంత్రి సహాయనిధిని అందజేసారు. గోపాలపట్నానికి చెందిన జనకల సత్యనారాయణకు 1,95,110 రూపాయలు, కొమ్ముల దుర్గాదేవికి 47,142 రూపాయిలు, రాజా రామలక్ష్మికి 40,000 రూపాయలు, లక్ష్మీనగర్ కు చెందిన బుర్ర రాజాక్రిష్ణకార్తీక్ కు 2,07,703 రూపాయలు, వలసపల్లి అప్పన్నకు 2,56,000 రూపాయలు, బొత్స గౌరీకి 13,836 రూపాయలు, కాళీమాత టెంపుల్ పంతులుకి 1,96,000 రూపాయలు, ఇందిరానగర్ కు చెందిన బంగారు శ్రీనుకు 47,237 రూపాయలు, ముల్లి సుందరమ్మకు 1,29,400 రూపాయలు, నరశింహనగర్ కు చెందిన రెడ్డి పైడినాయుడుకు 3,50,309 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే గణబాబు స్వయంగా బాధితుల ఇంటి వద్దకే వెళ్లి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల బూత్ ఇన్ ఛార్జ్ లు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
ఆదివారం20 ఏప్రిల్ 2025








## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**అమలాపురం, ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

గడియార స్తంభం సెంటర్లో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మహేష్ రావిరాల గారు, ఆర్డీఓ మాధవి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అమూడ చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, ఎంఎల్సీ కుడిపూడి సూర్యనారాయణ మూర్తి,బోణం సత్యప్రసాద్ మాజీ zptc అధికారి జయవెంకటలక్ష్మి గారు మరియు తదితరులు పాల్గొన్నారు

## రన్ ఫర్ జీసస్ క్రైస్తవుల ర్యాలీ



**మలికిపురం, ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మలికిపురం సఖినేటిపల్లి మండలాల పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే రన్ ఫర్ జీసస్,శాంతియుత ర్యాలీ కార్యక్రమము మలికిపురం సకినేటిపల్లి పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమము సఖినేటిపల్లి రేవు నుండి లక్కవరం వరకు సాగిన ఈ శాంతి ర్యాలీ మానవాళికి శాంతి కోసం విచ్చేసిన ఏసుక్రీస్తు బోధనలను వివరిస్తూ క్రైస్తవ్యము మతం కాదు మంచిమార్గమని ఆ మార్గంలో మంచిని గ్రహించి చెడుకు దూరంగా ఉండాలని నిన్ను వలె నీ పొరుగువాని ప్రేమించాలని క్రీస్తు బోధనాలను తెలియజేస్తూ క్రైస్తవులంతా పాటలతో బైక్ మరియు కార్లతో శాంతిరాలిని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సఖినేటిపల్లి, మలికిపురం మండల పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు బిషప్ పి సామ్యూల్ పిన్ని ప్రారంభించగా అధ్యక్షులు దేవ సాల్మన్ రాజు నల్లి కిషోర్,కార్యవర్గ పాస్టర్స్ రాపాక మోహన్,నల్లి శాంతిరాజు,రీజినల్ చైర్మన్ దేవ ప్రవీణ్.బల్ల షాలెంరాజు,సిహెచ్ ఆంద్రూస్,నాయకులు సరెళ్ళ విజయప్రసాద్ సర్పంచ్ గొల్ల చిట్టిబాబు,రాపాక మహేష్, గడ్డం తులసి భాస్కరరావు, నల్లి శివకుమార్,గెడ్డం ఫిలిప్ రాజు,గెడ్డం సింహ,జి ఆనంద్. బుంగ సాల్మమన్ రాజు,పాస్టర్ నల్లి కృపావరం,సఖినేటిపల్లి లూథరన్ పారిస్ పాస్టర్ పీటర్. తాడి.సుధాకర్,పి రాజబాబు, తోటే రాజేష్,వివిధ సంఘాల పాస్టర్లు యువకులు,స్త్రీల సమాజం వారు పాల్గొని ఈ ర్యాలీలో జై క్రీస్తు నినాదాలతో శాంతియుతంగా జరిగింది.

## షిరిడిసాయి బాబా 26వ వార్షికోత్సవ సందర్భంగా బాబాను దర్శించుకున్న ఎమ్మెల్యే అయితాబత్తులు





**అమలాపురం, ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం పట్టణం, నల్లవీధి లో వేంవేచి ఉన్న శ్రీ శిరిడి సాయి బాబా 26వ. వార్షికోత్సవ సందర్భంగా బాబా గారి దివ్య దర్శనం చేసుకొని, ప్రసాదం స్వీకరించిన, ఎమ్మెల్యే గౌ.శ్రీ. అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గం పరిశీలకులు శ్రీ మెట్ల రమణబాబు... ఈ కార్యక్రమం లో అమ్ముడా చైర్మెన్ శ్రీ అల్లాడ స్వామి నాయుడు, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి నల్లా స్వామి, శ్రీ సుబ్బాలమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి పుల్లయ్య నాయుడు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అశెట్టి ఆదిబాబు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, నల్లా చిట్టిబాబు, బీజేపీ నాయకులు నల్లా పవన్ కుమార్, అరిగెల నాని, కోనా స్వామి, దున్నాల ప్రసాద్, పాల్గొన్నారు...

## కూనవరం సుందరనీడిలో పాల్గొన్న అయితాబత్తుల ఆనందరావు

**అమలాపురం, ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



కూనవరం సుందరనీడి వారి పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ శ్రీ అల్లాడ స్వామి నాయుడు, బొర్రా ఈశ్వరరావు , నల్లా స్వామి , ఆకుల బుజ్జి , వాకపల్లి ఈశ్వరి, నల్లా చిట్టి గారు, పళ్ళచోళ్ల పద్మనాభం మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేటు పాఠశాలలో పేద విద్యార్థులకు 25 శాతం ఫ్రీ సీట్లు

**అమలాపురం, ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



కోనసీమ జిల్లాలో ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ షలీమ్ భాష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు కేటాయించేందుకు విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం ముందుగా ఈ నెల 19 నుంచి 26 వరకు సీఎస్ఈ వెబ్ పోర్టల్లో ప్రైవేట్ అన్ఎయిడెడ్ పాఠశాలల మేనేజ్మెంట్లు విధిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతిలో అర్హులైన చిన్నారులు ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుకునే అవకాశం కల్పించేందుకు విడుదలైన నోటిఫికేషన్ అర్హులైన పేద విద్యార్థులకు చక్కని అవకాశమన్నారు. ప్రైవేట్, ఆన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఐబీ/ఐసీఎస్ఈ / సీబీఎస్ఈ/ స్టేట్ సిలబస్ అమలవుతున్న పాఠశాలల్లో 25 శాతం సీట్లు కేటాయించాల్సి ఉందన్నారు. ప్రైవేట్/అన్ ఎయిడెడ్ పాఠశాలలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ నెల 28 నుంచి మే 15వ తేదీ వరకు అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు సీ ఎస్ ఈ.ఏ పీ.జీవోవీ.ఇన్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే సమయంలో వారి నివాసానికి ఒక కిలోమీటరు పరిధిలోని వివిధ పాఠశాలలను ఎంపిక చేసుకునే వీలుందన్నారు. ఒక కిలోమీటరు పరిధిలో వారు కోరుకున్న పాఠశాలలు లేకుంటే మూడు కిలోమీటర్ల పరిధిలో ఎంపిక చేసుకోవాలన్నారు. డిజ్ అడ్వాన్టేజ్ గ్రూపులైన అనాథలు, హెచ్ఐవీ ఎఫెక్టెడ్, దివ్యాంగుల వారికి ఐదు శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు నాలుగు శాతం, బీసీలు, మైనార్టీలు, ఇతరులకు ఆరు శాతం సీట్లు కేటాయిస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.20లక్షలు, పట్టణ ప్రాంతాల వారు రూ.1.44 లక్షల ఆదాయానికి మించి ఉండకూడదన్నారు. ఆసక్తి ఉన్న అర్హులైన వారికి దరఖాస్తు విషయంలో గ్రామ సచివాలయాల్లోని వెల్ఫేర్ అసిస్టెంట్లు సహాయం చేస్తారన్నారు. అలాగే మండల విద్యాశాఖ కార్యాలయాల్లో దీనికి సంబంధించి హెల్ప్ డెస్క్ ఉందని, మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు సమగ్ర శిక్షా ఆల్టర్నేటివ్ స్కూల్స్ కోఆర్డినేటర్ డి.రమేష్ బాబు 85550 93096 నంబరును సంప్రదించాలన్నారు. ఏప్రిల్19%-%26, సీఎస్ఈ వెబ్ పోర్టల్లో ప్రైవేట్ అన్ఎ యిడెడ్ పాఠశాలల రిజిస్ట్రేషన్, చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 28%-% మే15 విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుందని, మే 16%-%20 విద్యార్థుల అర్హత నిర్ధారణ ఉంటుందని మే 21 %-%24 లాటరీ ద్వారా మొదటి విడత జాబితా ప్రకటన, జూన్ 2 విద్యార్థుల రిజిస్ట్రేషన్ నిర్ధారణ, జూన్ 6 లాటరీ ద్వారా రెండో విడత జాబితా ప్రకటన, ఉంటుందని జూన్ 12 రెండో విడత విద్యార్థుల చేరికల నిర్ధారణ అవుతుందన్నారు.



## జేఈఈ మెయిన్స్‌లో టైలర్ కుమారుడికి ఆల్ ఇండియా 1369 వ ర్యాంకు

**ఆలమూరు, ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రతిష్టాత్మకంగా జరిగే జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన పేరూరి హేమ దుర్గా రామసురేష్ ఆల్ ఇండియా 1369వ ర్యాంకు సాధించాడు.చెముడులంక జిల్లా పరిషత్తు హైస్కూల్లో 10వ తరగతి చదివిన ఈ విద్యార్థి రాజమహేంద్రవరం చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ చదివాడు.అరుదైన ఈ ర్యాంకు సాధించడం ద్వారా రామసురేష్ దేశంలో గల 31 ఎన్ఐటి కళాశాలలో సీటు పొందే అర్హత సాధించాడు. తల్లిదండ్రులు రవి,దేవి లు టైలరింగ్ పనిచేస్తూ కుమారుడిని చదివించారు. టిప్ టాప్ టైలర్ గా లంక గ్రామాలలో ఈ దంపతులు గుర్తింపు పొందారు. పేద కుటుంబానికి చెందిన రామ సురేష్ ఆలిండియా స్థాయిలో 1369వ ర్యాంకు సాధించడం పట్ల కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు,ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పిటిసి తోరాటి సీతామాలక్ష్మి రాంబాబు,చెముడులంక సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, ఎంపీటీసీ తమ్మన భాస్కరరావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూలం రామలింగేశ్వరరావు తదితరులు అభినందనలు తెలిపారు.

## స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి.. సర్పంచ్ స్టాలిన్

**కడియం ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమంలో జేగురుపాడు గ్రామ పంచాయతీ వద్ద ఈ కలెక్షన్ సెంటర్ ను గ్రామ సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ ప్రారంభించారు పనిచేయని ఎలక్ట్రానిక్ పరికరాలను ప్రజలు ఈసెంటర్ కి తీసుకు రావాలని దీని వలన పర్యావరణని కాపాడుకోవచ్చని తెలిపారు తదుపరి గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామసెంటర్లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ గ్రామ కార్యదర్శి ఐ యినవిల్లి శ్రీనివాసు ప్రజలు చేత చేయించారు అనంతరం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ పాతూరి రాజేష్, ఎంపీటీసీ సభ్యులు ఎన్ రామకృష్ణ,ఫిషర్మన్ సొసైటీ ప్రెసిడెంట్ శాఖ కిరణ్ కుమార్, పంచాయతీ సభ్యులు ఆర్.చిట్టిబాబు.మోహన్, గ్రామస్తులు కర్రి చి న బాబు, మద్దుకూరి గోపి, కోలమూరి అశోక్ అంగన్వాడీ ఆశా వర్కర్స్ డ్వాక్రా సంఘాల సభ్యులు సచివాలయ సిబ్బంది స్థానిక స్కూల్ పిల్లలు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు




# ఎస్సీ ఉప వర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయం

## తెదేపా హెచ్ ఆర్ డి సభ్యుడు నేదునూరి వీర్రాజు



**ఐ,పోలవరం, ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం మురముళ్ళ గ్రామంలో ముమ్మిడివరం నియోజవర్గం యస్సీసెల్ అద్యక్షులు చెయ్యేటి శ్రీనుబాబు అద్యక్షతన పాత్రికేయ సమావేశమ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిదిగా వచ్చేసిన హెచ్ ఆర్ డి సభ్యుడు నేదునూరి వీర్రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ చేపట్టి ఇది మంచి ప్రభుత్వం అని దళిత సమాజికవర్గాలచేత ప్రసంసలు పొందుతున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని వీర్రాజు అన్నారు. షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ విషయంలో గడచిన వైసిపి ప్రభుత్వం అయిదు సంవత్సరాల కాలంలో యస్సీ ఉప వర్గీకరణ విషయంలో ఒక్కసారి కుడా జగన్ మోహనరెడ్డితో చర్చించలేని వైసిపి మాదిగ నేతలు కూటమి ప్రభుత్వంలో మాదిగలకు మేలు జరుగుతుంటే అడ్డుకునే ప్రయత్నాలు చెయ్యడం సిగ్గుచేటని, దళితులో ఉండబడే ఏ వర్గానికీ అన్యాయం జరగకూడదని సమన్యాయం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రదానకార్యదర్శి రాష్ట్ర ఐ.టి, విద్యాశాఖా మరియు హెచ్ ఆర్ డి మంత్రి నారా లోకేష్ లకు సమావేశం కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో మాదిగ సామాజికవర్గం చిరకాలవాంచ 30 సంవత్సరాల నిరీక్షణ నెరవేర్చిన కూటమి ప్రభుత్వానికి యావత్తు మాది సామాజికవర్గం అండగా నిలిచి కూటమి నాయకత్వాన్ని బలపర్చాలని వీర్రాజు కోరారు. గతంలో రాజీవ్ రంజాన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించింది. వీటి ప్రకారం 200 పాయింట్ల రోస్టర్ అమలుకు నిర్ణయించింది. త్వరలో విడుదల చేయనున్న డీఎస్సీ నోటిఫికేషన్ తోనే విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సమానంగా అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి సత్తాల ప్రసాద్, ముమ్మిడివరం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ వీది లోవరాజు, బడుగు సాయి, చుట్టుగుళ్ళ అన్నవరం, వీది నాగభూషణం, చుట్టుగుళ్ళ దాసు, మందపల్లి దొరబాబు, ఉందుర్తి మోహనరావు, లంక వెంకటేశ్వరరావు, పెదపూడి రుక్మిణి, వరలక్ష్మి పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ప్రమాధం.

### స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో బాగంగా కలెక్టరేట్ లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ - వెట్రిసెల్వి



**ఏలూరు ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఏలూరు కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడవ శనివారం మెరుగైన పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణకోసం ప్రత్యేక లక్ష్యంతో కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. ఇందులో భాగంగా ఈవారం ఈ చెక్ థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఏలూరు కలెక్టరేట్ లో నిర్వహించిన ఈ చెక్ కార్యక్రమంలో వివిధ శాఖల నుండి సేకరించిన ఎలక్ట్రానికి వేస్టును పరిశీలించి సంబంధిత అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ వేస్ట్ ను సరైన పద్ధతిలో రీసైక్లింగ్ చేయకపోవడం వల్ల అనేక అనర్ధాలు కలుగుతాయన్నారు. కార్యాలయాల్లో, ఇళ్లల్లో, దుకాణాల్లో హృధాగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను గ్రామ పంచాయితీలు, పురపాలక సంఘాల పరిధిలోని సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

### గృహ నిర్మాణశాఖ ఆధ్వర్యంలో

# చలివేంద్రం ఏర్పాటు



**ఏలూరు ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

గృహనిర్మాణ శాఖ ఆద్వర్యంలో గృహనిర్మాణ శాఖ జిల్లా కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్నిశనివారం గృహనిర్మాణ శాఖ జిల్లా అధికారి జి. సత్యనారాయణ ప్రారంభించారు. వేసవిలో ప్రజలకు చల్లని త్రాగునీరు అందించేందుకు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఏబీసీడి అవార్డు అందుకున్న సిఐ కాళీ చరణ్‌ను

# సత్కరించిన రాయలం కూటమి నాయకులు




**భీమవరం ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

శాంతి భద్రతల రక్షణలో పోలీసులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులోనే ఉంటారని రెండో పట్టణ సిఐ జి కాళీచరణ్ అన్నారు. ఇటీవలే సూటుకేస్లో డెడ్ బాడీ కేసును ఛేదించిన పోలిసు శాఖకు రాష్ట్రస్థాయిలో ఏబీసీడి అవార్డులను అందుకున్నారు. అవార్డు అందుకున్న సిఐ కాళీ చరణ్ ను రాయలం కూటమి నాయకులు అభినందించి సత్కరించారు. టీడీపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల నాగబాబు, రాయలం కూటమి నాయకులు పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ, దరాబత్తుల శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో కీలకమైనది పోలీస్ శాఖ అని, ప్రజారక్షణలో వృత్తినే దైవంగా పోలీస్ అధికారులు భావిస్తారన్నారు. భీమవరం పరిసర ప్రాంతాల్లో జరిగిన అనేక కేసుల మిస్టరీలను చేదించడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, అడిషనల్ ఎస్పీ భీమారావు, భీమవరం డిఎస్పి జయ సూర్య, కాళీ చరణ్ ప్రతిష్టాత్మకమైన ఏబిసిడి అవార్డు అందుకోవడం భీమవరం పట్టణానికి గర్వకారణమని అన్నారు. అవార్డు అందుకున్న సిఐ కాళీ చరణ్ ను ప్రజల తరఫున గౌరవించుకున్నామన్నారు. కార్యక్రమంలో కూన శ్రీనివాస్, చెరుకువాడ సతీష్, వీరమల్లు శ్రీనివాస్, మెల్ల ప్రవీణ్, గర కనకరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఈ లక్షణాలున్నాయా...

## అయితే లివర్ కు జబ్బు చేసిందనే అర్థం!

- ఏప్రిల్ 19న ప్రపంచ కాలేయ దినోత్సవం
- లివర్ దెబ్బతింటే వివిధ రూపాల్లో సంకేతాలు
- 8 ప్రధాన సంకేతాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్న నిపుణులు
- లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచన
- ఆరోగ్యకర జీవనశైలితో కాలేయ వ్యాధుల నివారణ సాధ్యం



ప్రతి సంవత్సరం ఏప్రిల్ 19న ప్రపంచ కాలేయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. కాలేయ సంబంధిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించడం, కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించేలా ప్రోత్సహించడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. 2025 సంవత్సరానికి గాను 'ఆహారమే ఔషధం' (%ఖీశీశీ‌ ఌం వీవంఱఅఎఱఅవ%) అనే థీమ్‌ను నిర్ణయించారు. మన శరీరంలో కాలేయం ఒక ముఖ్యమైన అవయవం. ఇది సక్రమంగా పనిచేస్తేనే మనం ఆరోగ్యంగా ఉండగలం.

శరీరంలోని విష పదార్థాలను వడపోయడం, జీర్ణక్రియకు సహాయపడటం, శక్తిని నిల్వ చేయడం, రోగనిరోధక వ్యవస్థను నియంత్రించడం వంటి కీలకమైన పనులను కాలేయం నిర్వర్తిస్తుంది. అయితే, కాలేయం ఒత్తిడికి గురైనా లేదా అనారోగ్యం పాలైనా, అది సరిగా పనిచేయడం లేదనడానికి కొన్ని సంకేతాలను బయటపెడుతుంది. ఈ సంకేతాలు తొలి దశలో చాలా సూక్ష్మంగా ఉంటాయి. కానీ వీటిని ముందుగానే గుర్తించడం రోగ నిర్ధారణ, చికిత్స విషయంలో ఎంతో కీలకం. కాలేయ సమస్యలను సూచించే 8 ప్రధాన లక్షణాలను నిపుణులు వివరిస్తున్నారు.

1. అలసట: సరైన నిద్ర, ఆహారం తీసుకుంటున్నా నిరంతరం తీవ్రమైన అలసట, నీరసంగా అనిపిస్తుంటే, అది కాలేయం సరిగా పనిచేయకపోవడం వల్ల కావచ్చు. ఇది కాలేయ సమస్యలలో ఒక సాధారణ లక్షణం, కానీ చాలామంది దీనిని గుర్తించరు.

2. కామెర్లు (జాండీస్): కళ్లు, చర్మం పసుపు రంగులోకి మారడం కాలేయ వైఫల్యానికి స్పష్టమైన సంకేతం. కాలేయం బిలిరుబిన్ అనే పసుపు వర్ణద్రవ్యాన్ని సరిగా విచ్ఛిన్నం చేయలేనప్పుడు కామెర్లు వస్తాయి.

3. మలంలో రంగు మార్పు: మలం ముదురు రంగులో లేదా బాగా లేత రంగులో ఉండటం బైల్ ఉత్పత్తి లేదా ప్రవాహంలో సమస్యలను సూచిస్తుంది. ఇది కాలేయ పనితీరు మందగించిందనడానికి గుర్తు.

4. కుడివైపు పొత్తికడుపు పైభాగంలో నొప్పి లేదా ఉబ్బరం: కాలేయంలో వాపు లేదా ఇతర సమస్యల వల్ల కడుపు పైభాగంలో కుడివైపు నొప్పిగా లేదా పట్టేసినట్లు అనిపించవచ్చు. కొన్నిసార్లు, 'అసైటిస్' (కడుపులో నీరు చేరడం) వల్ల ఉబ్బరంగా కూడా ఉంటుంది.

5. వికారం లేదా వాంతులు: అనేక అనారోగ్యాలలో ఇవి సాధారణమే అయినా, స్పష్టమైన కారణం లేకుండా నిరంతరం వికారం లేదా వాంతులు అవుతుంటే అది కాలేయ సమస్యకు సూచన కావచ్చు.

6. తేలికగా గాయాలు కావడం లేదా రక్తస్రావం: రక్తం గడ్డకట్టడానికి అవసరమైన ప్రోటీన్లను కాలేయం ఉత్పత్తి చేస్తుంది. కాలేయం దెబ్బతిన్నప్పుడు, చిన్న దెబ్బలకే చర్మంపై గాయాలు ( కమిలినట్లు) ఏర్పడటం లేదా తేలికగా రక్తస్రావం జరగడం గమనించవచ్చు.



7. చర్మంపై దురద: ఎటువంటి దద్దుర్లు లేకుండా చర్మం తరచుగా దురద పెడుతుంటే, కాలేయ వ్యాధి కారణంగా బైల్ సాల్ట్స్ (పైత్య లవణాలు) చర్మంలో పేరుకుపోవడం వల్ల కావచ్చు.

8. కాళ్లు లేదా చీలమండల వాపు: తీవ్రమైన కాలేయ వ్యాధులలో శరీరంలో ద్రవాలు పేరుకుపోవడం లేదా రక్త ప్రసరణలో లోపాల వల్ల కాళ్లు, చీలమండల వాపులు రావచ్చు.

**ఏం చేయాలి?**

గురుగ్రామ్‌లోని మాక్స్ హాస్పిటల్‌కు చెందిన గ్యాస్ట్రోఎంటరాలజీ అసోసియేట్ కన్సల్టెంట్ డాక్టర్ దీపాంశు ఖన్నా సూచనల ప్రకారం, పైన చెప్పిన లక్షణాలలో ఏవైనా కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. లివర్ ఫంక్షన్ టెస్టులు (%ూఖీ%) లేదా ఇమేజింగ్ పరీక్షల ద్వారా సమస్యను ముందుగానే గుర్తించవచ్చని ఆయన తెలిపారు.

కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజూ వ్యాయామం చేయడం, అధిక మద్యపానానికి దూరంగా ఉండటం, అనవసరమైన మందులు వాడకపోవడం, సొంత వైద్యం చేసుకోకపోవడం వంటివి పాటించాలని డాక్టర్ ఖన్నా సూచించారు. కాలేయ వ్యాధులను తీవ్రతరం కాకుండా నివారించడంలో ముందస్తు చికిత్స కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు.

కాలేయ ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. పైన పేర్కొన్న లక్షణాల పట్ల అప్రమత్తంగా ఉండటం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా కాలేయ సంబంధిత సమస్యలను చాలా వరకు నివారించవచ్చు లేదా వాటిని తొలి దశలోనే గుర్తించి సరైన చికిత్స పొందవచ్చు.

# ఆల్ ఇండియా ర్యాంకులతో భీమవరం తిరుమల విద్యార్థులవిజయభేరి

**భీమవరం ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన జె.ఇ.ఇ. మెయిన్స్ 202 5 పరీక్ష ఫలితాలలో భీమవరం తిరుమల విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను కనపరిచారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమల రావు తెలియచేసారు. జె.ఇ.ఇ. మెయిన్స్ను నిర్వహించిన ఎన్ టి ఫలితాలు విడుదల చేయగా, అందులో వివిధ విభాగాల నుండి ఆల్ ఇండియా 276వ ర్యాంకుతో డి. సుశాంత్ ప్రథమ స్థానంలో నిలవగా, 394వ ర్యాంకు- పి.జె.హర్షవర్ధన్, 633 వ ర్యాంకు- జి. నిఖిల్ వర్మ, 804వ ర్యాంకు- ఎ. శివ కార్తీక్, 845 వ ర్యాంకు- బి. హరిరామ్, 846 వ ర్యాంకు-కె. శివ, 1387 వ




ర్యాంకు- ఎన్. మణిదీప్ కుమార్, 1567 వ ర్యాంకు- టి. నరేంద్ర కుమార్, 1653 వ ర్యాంకు- జి. సుజన్, 1754వ ర్యాంకు- ఎన్.వి. మనోజ్ఞ, 1973 వ ర్యాంకు- ఎమ్. సాయి చరణ్ ..... ఇలా అత్యుత్తమ ర్యాంకులు సాధించి, అల్ ఇండియా 500 ర్యాంకు లోపు సాధించిన వారు 2 మంది, 1000 లోపు 6 గురు, 2000 లోపు 11 మంది, 5000 లోపు 19 మంది, 10000 లోపు 45 మంది మరియు 20000 లోపు 100 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారని సంస్థ డైరక్టర్స్ ఎన్. సాయిరాజు, పి.శ్రీనివాస వర్మమరియు జి.సతీష్ బాబు తెలియజేశారు. 90 మంది పైగా విద్యార్థులు కేవలం భీమవరం బ్రాంచ్ నుండే ఎన్.ఐ.టి. మరియు ఐ.ఐ.ఐ.టి. కళాశాలలో అడ్మిషన్లు సాధించగలరని తెలియచేస్తూ, ఈ ఫలితాలను సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు మరియు సహాకరించిన తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియచేసారు.

తెలుగురాష్ట్రం
దినపత్రిక

## ఆఫ్రికా నుంచి భారత్‌కు
# మరో 8 చీతాలు రాక



భోపాల్: దక్షిణ ఆఫ్రికాలోని బోట్స్‌వానా నుంచి భారత్‌కు మరో 8 చీతాలు రానున్నాయి. రెండు విడతల్లో బోట్స్‌వానా నుంచి రానున్నట్లు మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి జాతీయ పులుల సంరక్షణ అథారిటీ సమాచారం ఇచ్చింది. మేలో 4 చీతాలు భారత్‌కు చేరుకుంటాయని అధికారులు తెలిపారు. తర్వాత మరో నాలుగు చిరుతలను తీసుకురానున్నట్లు వెల్లడించారు. కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల మంత్రి భూపేంద్ర యాదవ్, రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నేతృత్వంలో భోపాల్‌లో జరిగిన చిరుత ప్రాజెక్ట్ సమీక్ష సమావేశంలో ఎన్‌టీసీఏ అధికారులు ఈవిషయాన్ని వెల్లడించినట్లు తెలుస్తోంది.

దేశంలో చిరుత ప్రాజెక్ట్ కోసం ఇప్పటివరకు రూ.112 కోట్లకు పైగా ఖర్చు చేశామని, అందులో 67 శాతం మధ్యప్రదేశ్‌లో చిరుత పునరావాసానికి వెళ్లిందని అధికారులు తెలియజేశారు. 'ప్రాజెక్ట్ చీతా' కింద చిరుతలను రాజస్థాన్ సరిహద్దును ఆనుకొని ఉన్న గాంధీ సాగర్ అభయారణ్యంలోకి దశలవారీగా తరలించనున్నట్లు పేర్కొన్నారు. కాబట్టి మధ్యప్రదేశ్.. రాజస్థాన్ మధ్య అంతర్-రాష్ట్ర చిరుత సంరక్షణ ప్రాంతాన్ని ఏర్పాటుచేయడానికి సూత్రప్రాయంగా ఒప్పందం కుదిరిందని తెలిపారు.

ప్రస్తుతం కునో నేషనల్ పార్క్‌లో 26 చిరుతలు ఉన్నాయని అటవీ అధికారులు పేర్కొన్నారు. వాటిలో 16 బహిరంగ అడవిలో.. 10 ఎన్‌క్లోజర్లలో ఉన్నాయి. ఆడ చీతాలు జ్వాలా, ఆశా, గామిని, వీరా పిల్లలకు జన్మనిచ్చాయి. కునోలో చిరుత సఫారీని ప్రారంభించడానికి అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం నిర్ణయం తీసుకోవాల్సిఉంది.

## ఆధ్యాత్మిక యాత్రికులపై
# సైబర్ నేరగాళ్ల కన్ను.. కేంద్రం అలర్ట్!




**దిల్లీ: దేశంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆధ్యాత్మిక పర్యటకంపై సైబర్ నేరగాళ్ల కన్నుపడింది. ఈ పర్యటనకు వెళ్లేవారే లక్ష్యంగా ఆన్‌లైన్ కేటుగాళ్లు ఉచ్చులు పన్నుతున్నారు. ఫేక్ వెబ్‌సైట్లు, ఫేస్‌బుక్ పోస్టులు, గూగుల్ వంటి సెర్చింజన్లలో నకిలీ పెయిడ్ అడ్వర్టైజ్‌మెంట్లతో బోల్తా కొట్టిస్తున్నారు. ఈ విషయాలు కేంద్రం దృష్టికి రావడంతో అప్రమత్తమైంది. ఛార్‌దామ్ యాత్రికులు, ఇతర పర్యటకులలే లక్ష్యంగా ఈ మోసాలు జరుగుతున్నాయని పేర్కొంది. ఈమేరకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్ పౌరులను అప్రమత్తం చేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది.**

పర్యటకానికి సంబంధించి సేవలందిస్తామన్న పేరుతో నకిలీ వెబ్‌సైట్లను సృష్టించడం, సోషల్‌మీడియా ప్రొఫైళ్లు, వాట్సప్ అకౌంట్ల నుంచి సందేశాలు పంపుతున్నట్లు కేంద్రం దృష్టికి వచ్చింది. ముఖ్యంగా కేదార్‌నాథ్ యాత్రికులకు హెలికాప్టర్ బుకింగ్‌లు, ఛార్‌దామ్ యాత్రికులకు అతిథిగృహాలు, హోటల్ బుకింగ్స్, ఆన్‌లైన్ క్యాబ్, ట్యాక్సీ బుకింగ్, హాలిడే ప్యాకేజీల పేరిట ఈ మోసాలు జరుగుతున్నాయని సైబర్ క్రైమ్ విభాగం పేర్కొంది.

ఈ మోసపూరిత వెబ్‌సైట్లను నమ్మి చెల్లింపులు చేసినవారికి సేవలకు సంబంధించిన సందేశాలు రాకపోగా.. వారిచ్చిన కాంటాక్ట్ నంబర్లను సంప్రదించినప్పుడు స్పందన ఉండడం లేదన్నారు. కాబట్టి ఆధ్యాత్మిక పర్యటకులు అప్రమత్తంగా ఉండాలని సైబర్ విభాగం సూచించింది. 'స్పాన్సర్డ్ పేరుతో ఉండే లింకులు, ఫేస్‌బుక్, వాట్సప్‌లో వచ్చే లింకులను క్లిక్ చేసే ముందు అవి అసలైనావా? నకిలీవా? ధ్రువీకరించుకోవాలని సూచించింది. వీలైనంతవరకు ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్లను లేదా నమ్మదగిన ప్రైవేటు ఏజెన్సీలను ఆశ్రయించాలని సూచించింది. ఇలాంటి ఘటనలు ఏవైనా పౌరుల దృష్టికి వస్తే %ఎఎవతీఎతీఱఎవ.ష్ట్రశీఇ.ఱఅ% పోర్టల్‌లో లేదా 1930కు కాల్ చేసి రిపోర్ట్ చేయాలని సూచించింది. ఇలాంటి మోసాలు జరగకుండా కేంద్రం కూడా తమవంతుగా గూగుల్, వాట్సప్, ఫేస్‌బుక్‌తో సమన్వయం చేసుకొని చర్యలు చేపడుతున్నట్లు తెలిపింది.

# ఐఎస్‌ఎస్‌కు భారత వ్యోమగామి

### ఏఎక్స్-04 మిషన్‌లో భాగంగా పయనమవుతున్న శుభాంశు శుక్లా
### కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడి



దిల్లీ: భారత వ్యోమగామి శుభాంశు శుక్లా వచ్చే నెలలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కు పయనమవుతున్నారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ శుక్రవారం ఈ ప్రకటన చేశారు. యాక్సియమ్-4 (ఏఎక్స్-04) మిషన్‌లో భాగంగా ఈ యాత్ర జరుగుతోందన్నారు. 4 దశాబ్దాల కిందట రష్యాకు చెందిన సోయజ్ వ్యోమనౌకలో రాకేశ్ శర్మ అంతరిక్షయానం చేశాక భారత వ్యోమగామి ఒకరు రోదసిలోకి వెళ్లడం ఇదే మొదటిసారి. జితేంద్ర సింగ్ శుక్రవారం అంతరిక్ష విభాగం, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)ల పనితీరును సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా ప్రయాణం కేవలం ఒక యాత్ర మాత్రమే కాదు.. అంతరిక్ష పరిశోధనల్లో కొత్త శకంలోకి భారత్ ధైర్యంగా ప్రవేశించిందన్న సంకేతాన్ని ఇది ఇస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. రోదసి రంగంలో విస్తరిస్తున్న భారత అంతర్జాతీయ భాగస్వామ్యాల్లో ఇదో మైలురాయి అవుతుందని చెప్పారు. శుక్లా.. భారత వైమానిక దళంలో టెస్ట్ పైలట్‌గా వ్యవహరించారు. సుఖోయ్-30 ఎంకేఐ, మిగ్-29 సహా అనేక యుద్ధవిమానాలను ఆయన నడిపారు. మానవసహిత అంతరిక్షయాత్ర 'గగన్‌యాన్' కోసం ఇస్రో ఎంపికచేసిన నలుగురు వ్యోమగాముల్లో ఆయన కూడా ఉన్నారు. వచ్చే నెలలో చేపట్టే ఏఎక్స్-4 మిషన్.. అంతరిక్ష యాత్రకు సంబంధించిన వివిధ కార్యకలాపాలు, ప్రయోగ విధానాలు, భారరహితస్థితికి అలవాటు పడటం, అత్యవసర పరిస్థితులకు సన్నద్ధం కావడం వంటి అంశాల్లో తర్ఫీదు పొందడానికి శుక్లాకు ఉపకరిస్తుంది. ఏఎక్స్-4 యాత్రలో నలుగురు వ్యోమగాములు పాల్గొంటారు. వీరికి నాసా సీనియర్ వ్యోమగామి పెగ్గీ విట్సన్ నేతృత్వం వహిస్తారు. ఈ బృందంలో శుక్లాతోపాటు పోలండ్‌కు చెందిన సావోస్జ్ ఉజాన్‌స్కీ-విజ్నియెస్కీ, హంగరీ వ్యోమగామి టిబోర్ కపు ఉంటారు. వీరు స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన డ్రాగన్ వ్యోమనౌకలో ఐఎస్ఎస్‌కు పయనమవుతారు. ఈ వ్యోమనౌకకు శుక్లా పైలట్‌గా వ్యవహరించనున్నారు. వీరు రోదసిలో పలు శాస్త్రీయ ప్రయోగాలు చేపడతారు.

### జులైలో నిసార్ ప్రయోగం

తాజా సమావేశంలో.. భారత్ త్వరలో చేపట్టబోయే అంతరిక్ష ప్రయోగాలను ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వివరించారు. అమెరికాతో కలిసి రూపొందించిన 'నిసార్' ఉపగ్రహాన్ని జులైలో జీఎస్ఎల్‌వీ మార్క్-2 రాకెట్ ద్వారా ప్రయోగించనున్నట్లు తెలిపారు. అలాగే ఎల్‌వీఎం-3 రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన బ్లూబర్డ్ ఉపగ్రహాలను ప్రయోగిస్తామన్నారు. రాత్రి, పగలు, అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లో భూమికి సంబంధించిన హై రిజల్యూషన్ చిత్రాలను తీసే సామర్థ్యమున్న ఈవోఎస్-09 ఉపగ్రహాన్ని కూడా ఇస్రో ప్రయోగించనుంది. ప్రయోగ సమయంలో ఏదైనా ప్రమాదం వాటిల్లితే గగన్‌యాన్ వ్యోమగాములను సురక్షితంగా తప్పించేందుకు ఉద్దేశించిన క్రూ ఎస్కేప్ సిస్టమ్‌నూ సంస్థ పరీక్షించనుంది. ఇందుకోసం టెస్ట్ వెహికిల్-డీ2 ప్రయోగాన్ని నిర్వహిస్తుంది.

## చీడికాడ శాఖా గ్రంధాలయానికి
# పుస్తకాలు బహుమతి



చీడికాడ ఏప్రిల్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

చీడికాడ శాఖా గ్రంధాలయానికి రిటైర్డ్ ప్రొఫెసర్, నన్నయ్య వర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాల నాయుడు శనివారం పుస్తకాలు బహుమతిగా అందజేసారు. విద్యార్థులకు అవసరమైన కాంపిటీటివ్ పుస్తకాలు, డిక్షనరీ, టెక్స్ట్ బుక్స్, పురాణగ్రంధాలతో పాటు, పర్సనాలిటీ డెవలప్మెంట్ పుస్తకాలను లైబ్రేరియన్ ఎంఎస్ఎల్ అందజేసారు.

విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతంలో చదువు కొని హెచ్ పిసీఎల్లో ఉన్నత మైన ఉద్యోగం వున్న ఎం.ఈశ్వరరావని, పరవాడ శశిని అభినందించింది వారిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొడ్డు శ్రీను, బి.మహాలక్ష్మి నాయుడు, బాలు, సంతోష్, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం గ్రంథాలయ ఆవరణలో స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు నాటి పర్యావరణ పై అవగాహన కల్పించారు.

# అంతరిక్షయాత్రకు నీటి ఎలుగు!

### యాక్సియమ్-4తో పంపేందుకు ఇస్రో సన్నాహాలు





**బెంగళూరు:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో), అమెరికాకు చెందిన యాక్సియమ్ స్పేస్, స్పేస్ ఎక్స్‌లు కలిసి మే నెలలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లోకి పంపించే యాక్సియమ్ మిషన్-4(ఏఎక్స్-4)లో వ్యోమగాములతోపాటు భూమి మీద అత్యంత అరుదైన జీవి నీటి ఎలుగుబంటి(టార్డిగ్రేడ్) కూడా వెళ్లనుంది. యాక్సియమ్ మిషన్‌ను ప్రైవేట్ వ్యోమనౌక క్రూడ్రాగన్ జీ213 ద్వారా పంపించనున్నారు. 14-21 రోజులపాటు ఐఎస్-ఎస్‌లో ఉండే ఈ మిషన్‌లో నలుగురు వ్యోమగాములుంటారు. ఇందులో భారతీయ వైమానిక దళం టెస్ట్ పైలట్ గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా ఒకరు. ఇప్పుడు వీరందరితో నీటి ఎలుగుబంటిని పంపించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఇస్రో వర్గాలు తెలిపాయి.

ఈ జీవే ఎందుకు..: టార్డిగ్రేడ్, సూక్ష్మ కణజాల జీవిగా పిలిచే నీటి ఎలుగుబంటి భూమండలంపై జీవించి ఉండే అత్యంత అరుదైన జీవి. 0.3 మి.మీల నుంచి 0.5 మి.మీల పొడవు ఉండి పర్యావరణంలో అత్యంత కఠినమైన పరిస్థితులను తట్టుకుని జీవించే డీఎన్ఏను కలిగి ఉంటుంది. పర్వతాలు, సముద్రాలు, ఎడారులతోపాటు సూర్యరశ్మి నేరుగా పడే ప్రదేశాల్లోనూ జీవించగలదు. నీటి ఊబిలో ఎక్కువగా జీవిస్తుంటుంది. దీని శరీరంలోని కణాలకు నీటిని భర్తీ చేసుకునే లక్షణం ఉండడంతో సంవత్సరాల పాటు అదే నీటితో బతకగలదు. ఇలాంటి అరుదైన జీవి డీఎన్ఏను డీకోడ్ చేసిన ఇస్రో.. సూక్ష్మ గురుత్వాకర్షణ శక్తిలో పునరుత్పత్తిని.. భూమి, అంతరిక్షంలో జన్యు మార్పిడిని అధ్యయనం చేయనుంది. అత్యంత శక్తిమంతమైన సూర్యరశ్మితో పాటు గురుత్వాకర్షణ కలిగిన వాతావరణంలో ఈ జీవి డీఎన్ఏలో కలిగే మార్పులకు అనుగుణంగా వ్యోమగాముల రక్షణ వ్యవస్థలను తయారు చేయనుంది. ఈ అధ్యయనం త్వరలో ప్రయోగించే మానవసహిత గగన్‌యాన్ మిషన్‌కూ ఉపయోగపడనుందని ఇస్రో అంచనా వేస్తోంది.

# ఘనంగా కేజ్రీవాల్ కుమార్తె వివాహం..

### 'పుష్ప2' పాటకు స్టెప్పులేసిన మాజీ సీఎం



**దిల్లీ: దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన కుమార్తె హర్షిత వివాహం తన స్నేహితుడు సంభవ్ జైన్‌తో శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. దిల్లీలోని కపుర్తలా హౌస్‌లో జరిగిన ఈ వేడుకకు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, దిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా, ఆప్ సీనియర్ నేతలు, అతికొద్ది మంది సన్నిహితులు హాజరయ్యారు.**

అంతకుముందు ఏప్రిల్ 17 రాత్రి దిల్లీలోని ఓ హోటల్‌లో హర్షిత-సంభవ్ నిశ్చితార్థం జరిగింది. ఈ వేడుకలో కేజ్రీవాల్ తన సతీమణి సునీతతో కలిసి డ్యాన్స్ చేశారు. 'పుష్ప2' సినిమాలోని 'సూసేకీ' పాట హిందీ వెర్షన్‌కు మాజీ సీఎం స్టెప్పులేశారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా డ్యాన్స్‌లు చేశారు. ప్రస్తుతం ఈ వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఏప్రిల్ 20న కేజ్రీవాల్ కుమార్తె వివాహ విందు ఏర్పాటు చేయనున్నారు. దీనికి పలువురు రాజకీయ ప్రముఖులతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు హాజరుకానున్నట్లు సమాచారం. సంభవ్ జైన్ ఐఐటీ దిల్లీ గ్రాడ్యుయేట్. ఇదే విద్యాసంస్థలో హర్షిత కూడా కెమికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశారు. చదువుకునే సమయంలో వీరిద్దరి పరిచయం ఆ తర్వాత ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో ఇప్పుడు వివాహబంధంలోకి అడుగుపెట్టారు. గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత హర్షిత.. గురుగ్రామ్‌లోని ఓ కంపెనీలో అసోసియేట్ కన్సల్టెంట్‌గా పనిచేశారు. అటు సంభవ్ కూడా ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌గా వ్యవహరిస్తున్నారు. ఇటీవలే వీరిద్దరూ కలిసి 'బసిల్ హెల్త్' పేరుతో ఓ స్టార్టప్ కంపెనీని ప్రారంభించారు.

# బెంగళూరుకు మళ్లీ సొంత మైదానంలో ఓటమి

**సొంత మైదానంలో ఎలాంటి జట్టుకైనా అడ్వాంటేజ్ ఉంటుందని తెలుసు కదా.. ఈ విషయంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు మాత్రం మరోసారి నిరాశ తప్పలేదు. బయట స్టేడియాల్లో అదరగొట్టేస్తున్న బ్యాటర్లు తీరా 'హోంగ్రౌండ్'లో మాత్రం చేతులెత్తేయడం అభిమానులను నిరాశకు గురి చేసే అంశం. ఓపెనర్లు ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ 'చిన్నస్వామి'లో తేలిపోయారు. బౌలర్లు శ్రమించినా స్కోరు బోర్డుపై తగినన్ని పరుగులు లేకపోవడంతో వారి శ్రమ వృథాగా మారింది. ఇప్పుడు పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లోనూ ఆర్సీబీ ఓ రెండు చెత్త ఘనతలను తన ఖాతాలో వేసుకుంది.**



### ఆట మారలేదు.. హ్యాట్రిక్ తప్పలేదు

ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు మళ్లీ సొంత మైదానంలో ఓటమి ఎదురైంది. వర్షం కారణంగా 14 ఓవర్లకే కుదించిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టిమ్ డేవిడ్ (50) హాఫ్ సెంచరీతో ఆర్సీబీ 95 పరుగులు చేసింది. అనంతరం పంజాబ్ కూడా కష్టపడింది. 12.1 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి విజయం సాధించిది. ప్రస్తుత సీజన్‌లో బెంగళూరు ఏడు మ్యాచులు ఆడింది. ఇందులో నాలుగు విజయాలను ఆర్సీబీ సాధించింది. ఇవన్నీ బయటి వేదికల్లో కావడం గమనార్హం. సొంత మైదానం చిన్నస్వామి స్టేడియంలో మాత్రం ఇప్పటివరకు ఒక్క మ్యాచ్‌నూ గెలవలేకపోయింది. ఇలా పది జట్లలో ఆర్సీబీ మాత్రమే హోం గ్రౌండ్‌లో విజయం సాధించకపోవడం గమనార్హం.

### ఢిల్లీని అధిగమించిన ఆర్సీబీ

ఒకే వేదికపై అత్యధిక ఓటములు చవిచూసిన తొలి జట్టుగా ఆర్సీబీ నిలిచింది. బెంగళూరులో 46 మ్యాచుల్లో ఆ జట్టు ఓడిపోయింది. ఇంతకుముందు ఢిల్లీ క్యాపిటల్స్ తన హోం గ్రౌండ్‌లో 45 మ్యాచుల్లో పరాజయం పాలైంది. ఈ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ సాధించిన టిమ్ డేవిడ్ ఆఖరి వికెట్‌కు హేజిల్‌వుడ్‌తో కలిసి 32 పరుగులు జోడించాడు. ఇది ఆర్సీబీ తరఫున అత్యధిక భాగస్వామ్యం కావడం గమనార్హం. బెంగళూరుపై రెండు వికెట్లు తీసిన పంజాబ్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ఆ జట్టు తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. పీయూష్ చావ్లా (84)ను అర్ష్‌దీప్ (86) అధిగమించాడు.

### తొలి ప్లేయర్‌గా టిమ్ డేవిడ్

ఐపీఎల్ చరిత్రలో టిమ్ డేవిడ్ ఓ అరుదైన ఘనతను సాధించాడు. తన జట్టు ఓడినా డేవిడ్ మాత్రం ఆకట్టుకున్నాడు. హాఫ్ సెంచరీ సాధించిన డేవిడ్‌కే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. వందలోపు నమోదైన స్కోరులో హాఫ్ సెంచరీ సాధించిన తొలి బ్యాటర్‌గా టిమ్ డేవిడ్ రికార్డు సృష్టించాడు. డేవిడ్ కాకుండా కెప్టెన్ రజత్ పటీదార్ (23) మాత్రమే రెండంకెల స్కోరు నమోదు చేయడం గమనార్హం. కృనాల్ పాండ్య ఔటైన (33/5) తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన డేవిడ్ చివరి వరకూ ఉండి తన జట్టుకు కాస్త మెరుగైన స్కోరును అందించాడు.

# గెలవడాన్ని అలవాటుగా చేసుకోవడం కీలకం

## చాహల్ – అర్ష్‌దీప్ చిట్‌చాట్



**వర్షం కారణంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు – పంజాబ్ కింగ్స్ మ్యాచ్ 14 ఓవర్లకు కుదించారు. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీని పంజాబ్ కింగ్స్ మట్టికరిపించింది. ఇందులో బౌలర్లు అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్ కీలకపాత్ర పోషించారు. వీరిద్దరూ కలిసి 4 వికెట్లు పడగొట్టారు. హర్‌ప్రీత్ బ్రార్, యాన్సెన్ కూడా రెండేసి వికెట్లు తీశారు. దీంతో 14 ఓవర్లకు ఆర్సీబీ 95 పరుగులే చేయగలిగింది. అనంతరం లక్ష్య ఛేదనలో 12.1 ఓవర్లలోనే పంజాబ్ గెలిచింది. మ్యాచ్ అనంతరం చాహల్ – అర్ష్‌దీప్ ప్రత్యేకంగా చిట్‌చాట్‌లో సంభాషించారు.**

అర్ష్‌దీప్: కేవలం మూడు రోజుల వ్యవధిలోనే మనం రెండు మ్యాచులు ఆడాం. రెండూ కఠిన సవాళ్లు ఎదురయ్యాయి.

చాహల్: అవును. గత మ్యాచ్‌లో తక్కువ స్కోరుకు కట్టడి చేయడంతో ఆత్మవిశ్వాసం పెరిగింది. దానిని మైండ్‌లో ఉంచుకొని ఇక్కడికి వచ్చా.

అర్ష్‌దీప్: ఇది చిన్న మైదానం. ఇలాంటప్పుడు ఫ్లైటెడ్ డెలివరీలు వేయాలని ఎలా అనిపించింది?

చాహల్: గతంలో నేను ఇక్కడి ఆడిన అనుభవం ఉంది. మైదానం చిన్నదే అయినా ఇక్కడ ఆడటం బ్యాటర్లకు కష్టమే. మీరు పవర్ ప్లేలోనే వికెట్లు తీయడంతో నా పని సులువైంది. పిచ్ నుంచి బ్యాటర్లకు పెద్దగా సహకారం లేదు. దానిని సద్వినియోగం చేసుకోవడం బాగుంది.

అర్ష్‌దీప్: పవర్‌ప్లే ముఖ్యమే. కానీ, తేమ ప్రభావం ఉన్నప్పుడు బంతిపై పట్టు దొరకదు. మిడిల్ ఓవర్లలో మిగతా బౌలర్ల నుంచి సహకారం బాగుంది. గెలవడాన్ని అలవాటుగా మార్చుకోవాలనేది ఓ సామెత. మున్ముందు ఇలాగే కొనసాగుదాం. ఈసందర్భంగా ఫ్యాన్స్‌కు ఏం చెబుదావనుకుంటున్నావు?

చాహల్: ఇది చాలా పెద్ద టోర్నీ. పంజాబ్ 10 పాయింట్లు సాధించింది. ప్రతి మ్యాచ్‌కూ మద్దతుగా నిలుస్తున్న వారికి ధన్యవాదాలు. మున్ముందూ ఇదే ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నా.

# నువ్వు చెస్ ఆడినట్లు చెప్పావు కదా..

## చాహల్‌తో ప్రీతీజింతా చిట్‌చాట్

**ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో పంజాబ్ కింగ్స్ తలపడేందుకు సిద్ధమైంది. మూడు రోజుల కిందటే సంచలన ప్రదర్శనతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌ను కట్టడి చేసిన పంజాబ్ సూపర్ విక్టరీ సాధించింది. యుజ్వేంద్ర చాహల్ 4/28 దెబ్బకు 112 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన కోల్‌కతా 95 పరుగులకే కుప్పకూలింది. ఇప్పుడు చిన్నస్వామి స్టేడియం వేదికగా బెంగళూరుతో తలపడనున్న క్రమంలో చాహల్ – ప్రీతీ జింతా స్పెషల్ చిట్‌చాట్‌ను పంజాబ్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. కోల్‌కతాపై అద్భుత ఫీట్ సాధించిన చాహల్‌ను ప్రీతి ప్రశంసలతో ముంచెత్తింది.**



ప్రీతీజింతా: తక్కువ టార్గెట్ ఉన్న సమయంలో బౌలింగ్‌కు వచ్చినప్పుడు ఏమనుకున్నావ్?

చాహల్: ప్రత్యర్థి ఎదుట మనం తక్కువ లక్ష్యం ఉంచాం. ప్రత్యర్థి బ్యాటర్లను చూస్తే దాన్ని కాపాడుకోవడం తేలికగా అనిపించలేదు. పవర్ ప్లే చాలా కీలకమని భావించా. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో మాట్లాడినప్పుడూ ఇదే అనుకున్నాం. జట్టుగా మేం పోరాడాం.

ప్రీతి: మ్యాచ్ మొదలైన తర్వాత అసలేం జరుగుతోంది?అని అనిపించింది. అయితే, 2009లో దర్బన్ వేదికగా ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 119 పరుగులే మనం చేశాం. కానీ, వారిని 116 రన్స్‌కే కట్టడి చేశాం. ఇప్పుడు కూడా అదే జరగాలని మనసులో కోరుకున్నా. ఈ విషయంలో నీ ప్రదర్శన పట్ల గర్వంగా ఉంది. భారత్ తరఫున నువ్వు చెస్ కూడా ఆడినట్లు గతంలో చెప్పావు కదా?

చాహల్: అవును.. చెస్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నా.

ప్రీతి: నువ్వు తొలి వికెట్ తీసిన తర్వాత.. మ్యాచ్ ఫలితం గురించి ఏమనుకున్నావు?

చాహల్: నేను వికెట్ తీసిన తర్వాత విజయం సాధించేందుకు అవకాశం ఉందని భావించా. కెప్టెన్ శ్రేయస్ ఇచ్చిన స్వేచ్ఛతో ప్రత్యర్థిని కట్టడి చేయగలిగా. స్లిప్‌లో ఫీల్డర్ అవసరమా? అని శ్రేయస్ అడిగాడు. అవును, నాకు కావాలని చెప్పా. ఫీల్డర్ దగ్గరగా ఉంటే బ్యాటర్ ఒత్తిడికి గురవుతాడు.

ప్రీతి: ఆండ్రూ రస్సెల్‌ను ఔట్ చేసేందుకు ఎలాంటి వ్యూహం పన్నారు?

చాహల్: రస్సెల్ క్రీజ్‌లో ఉంటే.. మా నుంచి మ్యాచ్ లాగేసుకుంటాడని తెలుసు. అతడికి ఎక్కువగా స్ట్రైకింగ్ రాకుండా చేయగలిగాం. దీంతో టార్గెట్‌ను కాపాడుకునేందుకు చివరి వరకూ ప్రయత్నించి విజయవంతమయ్యాం.

ప్రీతి: బ్యాటర్లు విఫలమైనప్పుడు బౌలర్లు ముందుకొచ్చి డిఫెండ్ చేయగలిగితే నాతోపాటు అభిమానులూ చాలా సంతోషపడతారు.

చాహల్: మేం లక్ష్యాన్ని కాపాడుకోవడానికి ఎప్పుడూ పోరాడతాం మేడమ్. ఆ విషయంలో ఎలాంటి లోటు ఉండదని బలంగా చెప్పగలను.

ప్రీతి: మున్ముందు చాలా కీలకమైన మ్యాచ్‌లు ఉన్నాయి. పంజాబ్ కింగ్స్ గతం గురించి నీకు తెలుసు. చాహల్.. నేను నీకు పెద్ద ఫ్యాన్‌ను అని ఇప్పటికే చెప్పా. అద్భుతంగా ఆడుతోన్న నీకు ధన్యవాదాలు.

# ధోనీ ప్రస్తావన.. వద్దంటూ వారించిన అశ్విన్!



భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మరోవైపు యూట్యూబ్‌లో చాలా యాక్టివ్‌గా ఉంటాడు. క్రికెట్ సంబంధిత నిపుణులతో పాటు చర్చల్లో పాల్గొంటాడు. అయితే, ఐపీఎల్ ప్రారంభానికి ముందు తన యూట్యూబ్ ఛానల్‌లో నూర్అహ్మద్ కొనుగోలుపై కొందరు విశ్లేషకులు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. దీంతో ఇకపై తన యూట్యూబ్‌లో సీఎస్కే సంబంధిత అంశాలపై చర్చించకూడదని నిర్ణయం తీసుకున్నాడు. తాజాగా ఓ డిబేట్‌లోనూ ప్యానలిస్ట్ ధోనీ, సీఎస్కే పేరును ప్రస్తావించాడు. వెంటనే అశ్విన్ వద్దంటూ వారించాడు. "మీరు విజయం సాధించినందుకు ఆనందంగా ఉంది. అశ్విన్.. నీకు నాయకత్వం వహించిన అనుభవం ఉంది. టీఎన్‌పీఎల్‌లో నీ జట్టును గెలిపించావు. నా లెక్క ప్రకారం ఇలాంటి నాయకత్వం చాలా అవసరం. ఆ నాయకుడు సంజు, శ్రేయస్, ధోనీలా ఉండాలి" అని ప్యానలిస్ట్ వ్యాఖ్యానించాడు. అప్పుడు అశ్విన్ స్పందిస్తూ "ష.. ష్" అంటూ వారించాడు. దానికి ప్యానలిస్ట్ మాట్లాడుతూ.. "కాదు. మీరు అలా అనొద్దు. నేను మాట్లాడొచ్చు. ఇక్కడ నేను ప్రేక్షకుడిగా మాట్లాడతా" అని వ్యాఖ్యానించాడు. అశ్విన్ స్పందిస్తూ "నేను మాత్రం నా టీమ్ గురించి మాట్లాడలేను" అని చెప్పాడు. గత సీజన్ వరకు రాజస్థాన్ రాయల్స్‌కు ఆడినప్పుడూ ఇదే సూత్రం పాటించినట్లు అశ్విన్ గుర్తు చేసుకున్నాడు.

# లఖ్‌నవూతో మ్యాచ్.. కెప్టెన్‌గా సంజు శాంసన్ అనుమానమే?



దిల్లీతో సూపర్ ఓవర్ సమయంలో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్‌కు మధ్య పొసగలేదనే వార్తలు వచ్చాయి. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్వయంగా ద్రవిడ్ క్లారిటీ ఇచ్చేశాడు. అయినా సరే జట్టులో ఏదో జరుగుతోందనే అనుమానాలు వస్తూనే ఉన్నాయి. ఇవాళ లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో రాజస్థాన్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో సంజు శాంసన్ ఆడతాడా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. దానికి కారణం ద్రవిడ్‌తో విభేదాలు మాత్రం కాదు. దిల్లీతో పోరు సమయంలో సంజు పక్కటెముకలకు గాయమైన సంగతి తెలిసిందే. మధ్యలోనే రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. అతడి స్కానింగ్ ఫలితం ఇంకా రావాల్సిఉంది. వచ్చాకనే ఓ నిర్ణయానికి వస్తామని ద్రవిడ్ వెల్లడించాడు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో రాజస్థాన్ తొలి మ్యాచులకు సంజు శాంసన్ దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఫిట్‌నెస్ సాధించకపోవడం వల్ల రియాన్ పరాగ్ నాయకత్వం వహించాడు. 'ఇంపాక్ట్ ప్లేయర్'గా బ్యాటింగ్ మాత్రమే చేశాడు. రియాన్ కెప్టెన్సీలో తొలి రెండు మ్యాచుల్లో రాజస్థాన్ ఓడిపోగా.. తర్వాత చెన్నైపై విజయం సాధించింది. ఆ తర్వాత సంజు సారథిగా వచ్చాకనే పంజాబ్‌పై గెలిచింది. మళ్లీ హ్యాట్రిక్ ఓటములతో ఇబ్బందిపడుతోంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో రాజస్థాన్ ఎనిమిదో స్థానంలో ఉంది. ఇప్పటికే ఏడు మ్యాచుల్లో కేవలం రెండింట్లోనే విజయం సాధించింది. ప్లేఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారకూడదంటే ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూను ఓడించాలి. మరోవైపు ఎల్ఎస్‌జీ మెరుగైన రన్‌రేట్‌తో గెలిస్తే అగ్రస్థానంలోకి దూసుకెళ్లే అవకాశం ఉంది. ఇప్పుడు లఖ్‌నవూతో పోరులోనూ సంజు సబ్‌గా వస్తాడని మేనేజ్‌మెంట్ వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ ఆడలేకపోతే మాత్రం అరంగేట్ర యువ ప్లేయర్ వైభవ్ సూర్యవంశీతో కలిసి యశస్వి జైస్వాల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తాడు.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక



# మగవాళ్లకు పీరియడ్స్ వస్తే ఆ నొప్పికి అణుయుద్ధాలే : జాన్వీకపూర్

ముంబయి : " ఒకవేళ మగవాళ్లకు పీరియడ్స్ వస్తే ఆ నొప్పికి అణుయుద్ధాలే జరిగేవేమో..! " అని సినీనటి జాన్వీకపూర్ అన్నారు. " నాకు పీరియడ్స్ సమయంలో విపరీతమైన మూడ్ స్వింగ్స్ వస్తాయి. నా మాట తీరుని బట్టి నేను పీరియడ్స్‌లో ఉన్నానని ఎదుటి వారికి అర్థం అయిపోతుంది. అందుకే నేను చిరాకుగా మాట్లాడగానే 'నీకు ఇది ఆ సమయమా' అని అడుగుతారు. అయితే ఈ ప్రశ్న అడిగే విధానమే ఒక్కోసారి బాధను కలిగిస్తుంది. కొందరు ఈ నెలసరి నొప్పి అనేది చాలా చిన్న విషయంగా పరిగణిస్తూ వ్యంగంగా మాట్లాడతారు. దీన్ని అర్థం చేసుకున్నవాళ్లు మాత్రం మనకు ప్రశాంతత కలిగేలా ప్రవర్తిస్తారు. విశ్రాంతి తీసుకోమని సలహాలిస్తారు " " పీరియడ్ పెయిన్ అనుభవించేవారికి మాత్రమే తెలుస్తుంది. ఆ సమయంలో మేం పడే బాధను, ఈ మానసిక స్థితిని అబ్బాయిలు ఒక్క నిమిషం కూడా భరించలేరని కచ్చితంగా చెప్పగలను. ఒకవేళ మగవాళ్లకు పీరియడ్స్ వస్తే ఆ నొప్పికి అణుయుద్ధాలే జరిగేవేమో..! " అని జాన్వీ చెప్పారు. ఈ విషయం గురించి ఆమె ధైర్యంగా మాట్లాడారంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. దీనిపై బహిరంగ చర్చ అవసరమని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇటీవల సమంత కూడా మహిళల నెలసరి సమస్యల గురించి మాట్లాడారు. ఇప్పటికీ కూడా కొందరు దీని గురించి బహిరంగంగా మాట్లాడాలంటే సిగ్గుపడుతున్నారని అన్నారు. అది పెద్ద తప్పు అన్నట్లు గుసగుసలాడుతుంటారని, ఈ ధోరణిలో మార్పు రావాలని కోరారు. ఇది మహిళల్లో జరిగే సహజ ప్రక్రియ అని తెలిపారు.



# పెళ్లిపై నాకు నమ్మకం లేదు...

## నటి త్రిష సెన్సేషనల్ కామెంట్స్!

**వివాహ వ్యవస్థపై తనకు నమ్మకం లేదన్న త్రిష**

**పెళ్లి అయినా, కాకపోయినా తనకు ఫరవాలేదని తేల్చి చెప్పిన వైనం**

**ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న పెళ్లిపై సెన్సేషనల్ కామెంట్స్**

కోలీవుడ్ సీనియర్ నటి త్రిష క్రిష్ణన్ పెళ్లి అయినా, కాకపోయినా తనకు ఫరవాలేదని తేల్చి చెప్పారు. ఈ క్రమంలో వివాహ వ్యవస్థపై తనకు నమ్మకం లేదని ఆమె సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. కమల్ హాసన్‌తో కలిసి త్రిష నటించిన తాజా చిత్రం థగ్ లైఫ్. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న త్రిషకు పెళ్లిపై ప్రశ్న ఎదురైంది. దానికి ఆమె ఇలా షాకింగ్ సమాధానం చెప్పారు. మొత్తంగా తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని త్రిష స్పష్టం చేశారు. ఇక ఆమె సమాధానం విని పక్కనే ఉన్న కమల్ కూడా షాకయ్యారు. ఇదిలా ఉంటే... గత కొంతకాలంగా త్రిష పెళ్లిపై వదంతులు వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. ఆమె ప్రేమలో ఉన్నారని, త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. ఆ పుకార్లను ఆమె తీవ్రంగా ఖండించారు. తన పెళ్లి ఎప్పుడు అవుతుందో తనకే తెలియదన్నారు. కానీ, తన మనసుకు నచ్చిన వ్యక్తి దొరికేతే కచ్చితంగా పెళ్లి చేసుకుంటానని తెలిపారు. అలాగే తనను పెళ్లిచేసుకోబోయేవాడు జీవితాంతం తనతో కలిసి ఉంటాడనే నమ్మకల కలగాలని చెప్పారు. అప్పుడే పెళ్లి చేసుకుంటానన్నారు. పెళ్లిచేసుకుని మధ్యలోనే విడాకులు తీసుకుని విడిపోవడం తనకు ఇష్టం లేదన్నారు. వివాహం చేసుకుని చాలామంది అసంతృప్తిగా జీవిస్తున్నారని, అలాంటి పరిస్థితి తనకు ఎదురుకాకూడదని త్రిష స్పష్టం చేశారు. ఇక, త్రిష ప్రస్తుతం థగ్ లైఫ్‌తో పాటు తెలుగులో మెగాస్టార్ చిరంజీవి సరసన విశ్వంభర సినిమాలోనూ నటిస్తున్న విషయం తెలిసిందే. స్టాలిన్ తర్వాత చిరు, త్రిష కాంబోలో వస్తున్న చిత్రమిది.

# శ్రీవారి సన్నిధిలో సమంత



పముఖ నటి సమంతా నిర్మాణంలో రాబోతున్న తాజా చిత్రం 'శుభం'. 'చచ్చినా చూడాల్సిందే' అనేది క్యాప్షన్. ఈ సినిమాకు 'సినిమా బండి'ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తుండగా హర్షిత్‌రెడ్డి, శ్రీయా కొంతం, గవిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ఇందులో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మే 09 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ట్రాలాలా బ్యానర్‌పై నిర్మాతగా సామ్ ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమా విజయం సాధించాలని తాజాగా సామ్‌తో పాటు చిత్రయూనిట్ అంతా కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కాగా ఇటీవల సమంత చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియా లో వైరల్ అయ్యాయి. తన కెరీర్‌లో మాత్రమే కాక, వ్యక్తిగత జీవితంలోనూ, బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌ల విషయంలోనూ ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నట్టు తాజాగా వెల్లడించింది. నటిగా మాత్రమే కాదు, పబ్లిక్ ఫిగర్‌గా తన ప్రతి నిర్ణయం లక్షలాది మంది అభిమానుల జీవితాలపై ప్రభావం చూపుతుందని గుర్తించిన ఆమె, ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ముందడుగు వేస్తున్నట్టు పేర్కొన్నారు.ఆయా బ్రాండ్?లతో తన విలువలు అమరక గురించి తాను ఎలా మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తుందో వెల్లడించింది. ఇతరుల జీవితాలపై సానుకూల ప్రభావం చూపే సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవాలని అనుకున్నట్లు చెప్పింది. అందులో భాగంగా గతేడాది 15 బ్రాండ్?లకు నో చెప్పానని వెల్లడించింది.అయితే దీని వల్ల రూ.కోట్లలో నష్టపోయినట్లు పేర్కొంది.



# 'తప్పుడు ప్రచారం తగదు"



కొంతమంది కావాలనే శాడిజంతో పరిశ్రమలోని వారిని ఇబ్బంది పెడుతున్నారు. బాగున్న సినిమాను బాగా లేదనీ, బాగోలేని సినిమాను బాగుందని ప్రచారం చేయడం ఏంటి? చిన్న మూవీ అయినా పెద్దదైనా ఎన్నో ఆశలతో పరిశ్రమలోకి వస్తారు. సినిమా నచ్చకపోతే చూడకండి. థియేటర్లలో ప్రేక్షకులు మా మూవీ చూసి అద్భుతంగా ఉందంటున్నారు. వారికి నచ్చిన సినిమాలపై మీకెందుకు అంత పైశాచిక ఆనందం. మనస్ఫూర్తిగా దీవించడం నేర్చుకోండి. సినిమాను చంపేస్తే కొన్ని జీవితాలు పోతాయి. సినిమాలను నాశనం చేసేవాళ్లను జీవితంలో క్షమించకూడదు' అని సీనియర్ నటి విజయశాంతి అన్నారు. నందమూరి కళ్యాణ్‌రామ్, విజయశాంతి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈనెల 18న విడుదలయ్యింది. శనివారంనాడు చిత్ర యూనిట్ విజయోత్సవ సభ ఏర్పాటు చేసింది. కొందరు కావాలనే ఈ సినిమాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విజయశాంతి ఆవేదన వ్యక్తంచేశారు. చిత్ర యూనిట్ ప్రతినిధులు కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# విజయనగరం పోలీస్ స్టేషన్‌లో శ్రీరెడ్డి

## పోలీసుల విచారణకు హాజరు



విజయనగరం జిల్లా పూసపాటిరేగ పోలీస్ స్టేషన్ లో నటి శ్రీరెడ్డి విచారణకు హాజరైంది. ఎన్నికల వేళ తన వ్యాఖ్యలతో రాజకీయ వాతావరణాన్ని కుదిపేసిన ఆమె, ఇప్పుడు న్యాయ వ్యవస్థ ముందు సమాధానం చెప్పాల్సి వస్తోంది. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మాజీ మంత్రి నారా లోకేశ్ పై సోషల్ మీడియా వేదికగా తీవ్ర ఆరోపణలు చేస్తూ, వివాదాస్పద వీడియోలు విడుదల చేసిన శ్రీరెడ్డి.. ప్రస్తుతం విచారణను ఎదుర్కొంటోంది. ఎన్నికలకు ముందు తన మాటలతో రాజకీయ నేతల పరువును తీసే ప్రయత్నం చేసిన ఆమెపై, సంబంధిత వ్యక్తుల మద్దతుదారులు కేసులు నమోదు చేయడంతో పోలీసులు విచారణ ప్రారంభించారు. పూసపాటిరేగ పోలీసులు ఇచ్చిన నోటీసులకు స్పందించిన ఆమె, నేడు పోలీస్ స్టేషన్‌కు హాజరై ప్రశ్నలకు సమాధానాలిస్తున్నది. శ్రీరెడ్డి ఎన్నికల ముందుకు ఒక స్వరంతో, అనంతరం మరో స్వరంతో కనిపించింది. జగన్మోహన్ రెడ్డి సీఎం పదవిలో ఉన్న సమయంలో ఆమె రెచ్చిపోయిన విధానం అందరికీ తెలిసిందే. మహిళా బుద్ధి మరిచి తీవ్ర అసభ్యకర పదజాలంతో సోషల్ మీడియాలో అనేక వ్యాఖ్యలు చేసింది. కానీ ఎన్నికల ఫలితాల తరువాత, గెలిచిన కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఆమె తన తీరు మార్చుకుంది. తన గత వ్యాఖ్యలపై పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ, ఇకపై రాజకీయాలపై మాట్లాడబోనని ప్రకటించింది. ముఖ్యంగా నారా లోకేశ్ ను ఉద్దేశించి, "నారా లోకేశ్ అన్నయ్యా, నన్ను క్షమించండి" అంటూ బహిరంగంగా క్షమాపణలు కూడా కోరింది. శీరెడ్డి ఎన్నికల ముందు చేసిన వ్యాఖ్యలు మర్చిపోలేని విధంగా నష్టాన్ని కలిగించాయని భావించిన కూటమి కార్యకర్తలు, ఆమెపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పలువురు పోలీసులకు ఫిర్యాదులు చేశారు. ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసి, విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే శ్రీరెడ్డి పోలీస్ స్టేషన్‌కు వచ్చి విచారణలో పాల్గొనాల్సి వచ్చింది. ప్రస్తుతం ఈ కేసు ఎలా మలుపు తిరుగుతుందనే దానిపై రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చలు కొనసాగుతున్నాయి. శ్రీరెడ్డి చేసిన వ్యాఖ్యల వెనుక ఎవరైనా రాజకీయ నాయకులు ఉన్నారా? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. విచారణ తర్వాత ఈ విషయంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. శ్రీరెడ్డి వ్యవహారం మరోసారి మీడియా దృష్టిని ఆకర్షిస్తోంది. ఒకప్పుడు తన మాటలతో సంచలనం సృష్టించిన ఆమె, ఇప్పుడు విచారణ ఎదుర్కొంటుండటం చర్చనీయాంశమైంది. రాజకీయ నాయకులపై విమర్శలు చేసే ముందు బాధ్యత గల వ్యాఖ్యలు చేయాలని ఈ ఘటన ఒక పాఠం అని చెప్పొచ్చు. ఇకపై సోషల్ మీడియా వేదికగా బాధ్యత లేకుండా మాట్లాడటం ఎంత ప్రమాదకరమో శ్రీరెడ్డికి ఎదురైన అనుభవం ద్వారా మరికొందరికి కూడా బోధపడే అవకాశం ఉంది.

# ఇప్పుడు ఈ కారు ట్రెండింగ్... ఏఆర్ రెహమాన్ కూడా కొనేశాడు!

**మహేంద్ర కంపెనీకి చెందిన ఎలక్ట్రిక్ కారును కొనుగోలు చేసిన ఏఆర్ రెహమాన్**

**ఈ కారు ధర సుమారు 25 నుండి 35 లక్షల వరకూ ఉంటుందని అంచనా**

**కారు కొనుగోలు విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించిన ఏఆర్ రెహమాన్**




దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు ధోరణి కొనసాగుతున్న విషయం విదితమే. పెట్రోల్, డీజిల్ వాహనాలు అందుబాటులో ఉన్నప్పటికీ, వాహనాల కాలుష్యాన్ని నివారించేందుకు చాలామంది ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో ప్రముఖ సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ ఒక ఖరీదైన ఎలక్ట్రిక్ కారును కొనుగోలు చేశారు. మహీంద్రా కంపెనీకి చెందిన ఎక్స్‌యూవీ 9 మోడల్ కారును కొనుగోలు చేసిన ఆయన, ఈ విషయాన్ని తన ఇన్స్టాగ్రామ్ ద్వారా పంచుకున్నారు. దీని ధర సుమారు 25 నుంచి 35 లక్షల మధ్య ఉంటుందని అంచనా. అయితే, రెహమాన్ మహీంద్రా సంస్థకు చెందిన ఎలక్ట్రిక్ కారును కొనుగోలు చేయడం వెనుక మార్కెటింగ్ ప్రయోజనం కూడా ఉందని భావిస్తున్నారు. ఈ మోడల్‌తో పాటు బీఎస్ 6 మోడల్ కారులో సౌండింగ్ కోసం రెహమాన్ పనిచేశారు. రెహమాన్ తాను కొనుగోలు చేసిన కారులో డాల్బీ అట్మాస్ సౌండింగ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339